


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 55 | 06-05-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు
# రాజకీయాలు





- కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కిపెట్టారు
- వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

వివరాలు 2లో..

బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు.





## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

- జనాదేశాన్ని చోరీచేసిన బిజెపి
- మరోమారు రాహుల్ విమర్శలు

2 లో..

బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు.

## మైనర్ల ట్రాప్ కేసులో సంచలన విషయాలు

- ఇన్‌స్టా వేదికగా వల విసరి లోబర్చుకున్న బ్రదర్స్
- ఖరీదైన కార్లలో తిప్పుతూ అత్యాచారాలు
- కేసులో ఆజాద్ తల్లి, మేనమామల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన కమిషనర్ సజ్జనార్

2 లో..


## బిసిలను పట్టించుకోని
# కేంద్రం

### 9న ఆమరణ దీక్ష చేపడతానన్న విహెచ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో మాట్లాడిన ఆయన, ఈ నెల 9వ తేదీన ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించారు. 'బీసీ హక్కుల కోసం ప్రాణం పోయినా సరే పోరాడుతా' అని స్పష్టం చేసిన వీహెచ్.. బీజేపీ బీసీ ఎంపీలు ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 'అంబేద్కర్‌ను మా దేవుడిగా భావిస్తాం. అలాంటి మహనీయుడిని కూడా అవమానించే విధంగా పరిస్థితులు ఉన్నాయి' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా జరుగుతున్న జనగణనలో బీసీల ప్రస్తావనే లేకపోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'బీసీలు ఓట్లు వేయడం లేదా? వారి సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదు?' అని వీహెచ్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.



2

## బెంగాల్లో నేను ఓడిపోలేదు... రాజీనామా చేయను

పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు.

## ఇచ్చిన హామీలకు ..పాలనకు
# పొంతన లేదు



- కాంగ్రెస్ సర్కార్‌ను సాగనంపడమే ఉత్తమం
- గజ్వేల్ బిజెపి సభలో ఈటెల రాజేందర్ వ్యాఖ్య

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న పనులకు ఎక్కడా పొంతన లేదని ప్రజలు చెప్పుకొనే పరిస్థితి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్ అని.. మళ్లీ ఎన్నికలు వచ్చినప్పుడు ఓడిస్తే తప్ప మనకు మన:శాంతి లేదని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు.

వార్త 2లో

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ
# ఎందుకు చేయరు

2



- బిఆర్ఎస్‌తో బిజెపి కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం
- కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

## ఇంటర్ అడ్మిషన్ల సర్క్యులర్ నిలిపివేత

### ఇంటర్ బోర్డు అనూహ్య నిర్ణయం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఇంటర్ అడ్మిషన్ షెడ్యూల్‌పై తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్య సంవత్సరానికి సంబంధించిన సర్క్యులర్‌ను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మేరకు మంగళవారం టీజీబీఐఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదిత సంస్కరణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. త్వరలో కొత్త మార్గదర్శకాలు విడుదల చేస్తామని ఇంటర్ బోర్డు ప్రకటించింది. అన్ని జూనియర్ కాలేజీలకు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు వివరించింది. మే 4వ తేదీన ఈ విద్య సంవత్సరానికి సంబంధించిన సర్క్యులర్‌ను టీజీబీఐఈ జారీ చేసిన సంగతి తెలిసిందే.

## మక్కల కొనుగోళ్లలో
# కావాలనే జాప్యం

- రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
- నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్

2 లో..



# బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

### జనాదేశాన్ను చోరీచేసిన బిజెపి

### మరోమారు రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని ఈ సందర్భంగా రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య అనైక్యత పెరుగుతున్న నేపథ్యంలో.. అది బీజేపీకి వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలు దేశ ప్రజాస్వామ్య వినాశనానికి సంకేతాలుగా పరిగణించాల్సిన అవసరం ఉందని రాహుల్ హెచ్చరించారు. విపక్షాలు పరస్పర విభేదాలను తగ్గించి, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒకే వేదికపైకి రావాలని సూచించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

# బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

### కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు

### వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**హనుమకొండ, అక్షరకలం ప్రతినిధి**



బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'రైతులకు ఎకరానికి రూ.12వేల ఆర్థిక సాయంతోపాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌కు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నాం. రైతును రాజు చేసే వరకు విశ్రమించబోము' అని పొంగులేటి అన్నారు.

# మైనర్ల ట్రాప్ కేసులో సంచలన విషయాలు

### ఇన్‌స్టా వేదికగా వల విసరి లోబర్చుకున్న బ్రదర్స్

### ఖరీదైన కార్లలో తిప్పుతూ అత్యాచారాలు

### కేసులో ఆజాద్ తల్లి, మేనమామల అరెస్ట్

### వివరాలు వెల్లడించిన కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జూబ్లీహిల్స్ బాలికల ట్రాప్, చీటింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఇద్దరు అన్నదమ్ములు.. 19 మంది మైనర్లను ట్రాప్ చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. నిందితులను విచారించామని.. ఈ విచారణలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌లో మూడుగంటల పాటు నిందితులను సీపీ ప్రశ్నించారు. అర్జున్ అలియాస్ చంద్రశేఖర్ ఆజాద్, ప్రవీణ్‌లను అరెస్ట్ చేసి కస్టడీకి తీసుకున్నట్లు చెప్పారు. రిచ్ కిడ్స్‌ను అర్జున్, ఆయన సోదరుడు ప్రవీణ్ టార్గెట్ చేశారని సజ్జనార్ వెల్లడించారు. మైనర్లను ట్రాప్ చేసి ఖరీదైన కార్లలోనే లైంగిక చర్యలకు అర్జున్ పాల్పడ్డాడని తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎస్మార్ట్‌గా ఉంటూ మైనర్లకు వల విసిరారని చెప్పారు. అర్జున్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో 150 మంది అమ్మాయిలు ఫాలో అవుతున్నారన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రస్తుతం అర్జున్ ప్రొఫైల్‌ను తాము లాక్ చేశామని తెలిపారు. ఇద్దరు నిందితులకు వారి తల్లి మీనాకుమారి కూడా సహకరించినట్లుగా గుర్తించామని అన్నారు. నిందితుల కుటుంబం గుంటూరుకు చెందినదిగా తమ దర్యాప్తులో తేలిందన్నారు. బాలికలు అట్రాక్ట్ అయ్యేలా ఇన్‌స్టాగ్రామ్‌లో అర్జున్ రీల్స్ చేశాడని అన్నారు. ఇక్కడి నుంచి బాలికలను ట్రాప్ చేసి రిచ్‌గా కారులో షికారు అంటూ హైదరాబాద్ రోడ్లపై అర్జున్ అన్నదమ్ములు తిప్పారని చెప్పారు. తమతో ఫిజికల్ రిలేషన్ పెట్టుకునేలా బాలికలపై ఒత్తిడి చేశారన్నారు. ఆ వీడియోలను కూడా నిందితులు రికార్డు చేశారని.. సమయం చూసి తాము ఓ బిజినెస్ మొదలుపెడతామని బాధితులను నమ్మించి డబ్బు అడిగేవారని తెలిపారు. అలా ఓ బాలిక ఇంట్లో తెలియకుండా రూ. 13 లక్షలను నిందితులకు ఇచ్చిందన్నారు. గత ఏడాది కూడా ఇలాగే మరో మైనర్‌ను అర్జున్ ట్రాప్ చేశారని తెలిపారు. ఈ కేసులో మూడు రోజుల పాటు జైల్లో ఉండి ఆయన బయటకు వచ్చారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇకపోతే యువతులను బెదిరించి డబ్బులు కాజేసిన ఈ కేసులో మరో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఆజాద్ తల్లితోపాటు మేనమామను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖరీదైన కార్లలో తిరుగుతున్న ఫొటోలను ఇన్‌స్టాలో పోస్టు చేసిన ఆజాద్.. స్టార్టప్ కంపెనీ నిర్వహిస్తున్నట్లు ప్రచారం చేసుకున్నాడు. యువతులకు దగ్గరై.. ఫొటోలు బహిర్గతం చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో గత నెలలో ఆజాద్, అతడి సోదరుడిని పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు అనుమతితో నాలుగు రోజులు కస్టడీకి తీసుకొని విచారించారు. మోసపోయిన వారిలో ఎక్కువ మంది మైనర్లు ఉన్నట్లు గుర్తించారు. యువతుల నుంచి కాజేసిన సొమ్మును తల్లి, మేనమామ ఖాతాల్లో జమచేసినట్లు విచారణలో తేలింది. దీంతో తాజాగా వారిద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు.

# బెంగాల్లో నేను ఓడిపోలేదు.. .రాజీనామా చేయను

### బిజెపి కుట్రలతో గెలిచింది.. తొత్తుగా మారిన ఎన్నికల సంఘం

### ప్రధాన విలన్ ఎన్నికల కమిషనర్ ..మమతా బెనర్జీ వ్యాఖ్యలు

**కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి**

పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. లోక్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారంనాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..ఇసి, బిజెపిలపై ఘాటు విమర్శలు చేశారు. బిజెపి కనుసన్నల్లో ఇసి పనిచేసిందన్నారు. అమిత్ షా, ప్రధాని మోడీలు కలసి కటు÷–రలు చేశారని మండిపట్టారు. 'ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీ చేశారు' అని మమత ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పోలింగ్ ముగిసిన తర్వాత కూడా 80 నుంచి 90 శాతం కంటే ఎక్కువ బ్యాటరీని కలిగి ఉండటం ఏమిటని ప్రశ్నించారు. పోలింగ్‌కు రెండ్రోజుల ముందే అధికారులు తమ పార్టీపై దాడులు, కార్యకర్తల అరెస్టులు చేశారని అన్నారు. భవనీపూర్‌లో ఉద్దేశపూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని అన్నారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించారనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. ఈ మొత్తం ఉదంతంలో 'ఇండి' కూటమి తన వైపే ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తనతో మాట్లాడారని, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, హేమంత్ సోరెన్ తదితరులు ఫోను చేసి సపోర్ట్‌గా నిలిచారని చెప్పారు. 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు.

# మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

### రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

### నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం

### ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్



**జనగామ, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై



వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.



# ఇచ్చిన హామీలకు ..పాలనకు పొంతన లేదు

### కాంగ్రెస్ సర్కార్‌ను సాగనంపడమే ఉత్తమం

### గజ్వేల్ బిజెపి సభలో ఈటెల రాజేందర్ వ్యాఖ్య

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న పనులకు ఎక్కడా పొంతన లేదని ప్రజలు చెప్పుకొనే పరిస్థితి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్ అని.. మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు ఓడిస్తే తప్ప మనకు మన:శాంతి లేదని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బీజేపీ నేతల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. రిటైర్ ఉద్యోగులకు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద నగదు చెల్లించక పోవడంతో కోర్టు జోక్యం చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందంటే.. ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతున్నారో వాళ్లకే తెలియాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లకు బిల్లులు అందక గతంలోనే కాదు.. నేడు కూడా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎంపీ ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అరాచకం, దుర్మార్గాలు జరిగినా.. ఇది నా జాగీరు అని అహంకారంగా పాలించిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీని ప్రజలు ఓడించారని ఎంపీ ఈటల తెలిపారు. తమిళనాడులో స్టాలిన్ మీద ఒక సామాన్యుడు గెలిచాడంటే డీఎంకే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైందన్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలని తాను కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. కుటుంబ రాజకీయాలు నడిపేవారు.. ఈ రాష్ట్రానికి తామే ఓనర్లమనే పద్ధతిలో అన్ని వాళ్లే చేసుకునే వారికి, లక్షల కోట్ల రూపాయలు స్కాంలు చేసి డబ్బులు సంపాదించి.. వాటితో ఎన్నికల్లో గెలవాలని కుట్ర చేసే వారికి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అత్యుత్తమ ఉదాహరణ అని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు.. చిన్న విషయం కాదన్నారు.దీనిపై లోతుగా ఆలోచించాల్సిన విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా, ఎంత షార్ప్‌గా ఉన్నారో ఈ ఫలితాలను బట్టి మనకు అర్థమవుతుందని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.



# కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

### బిఆర్ఎస్‌తో బిజెపి కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం

### కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలి

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం లో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు. బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. ల్గ÷తుల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ గతంలో అన్న మాటలు ప్రజలు మర్చిపోలేదన్నారు. రైతులు, పేద ప్రజలకు లాభం చేసిన ప్రభుత్వం తమదే అని చెప్పారు. ధాన్యం కొనుగోలు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. పంటల దిగుబడులు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రైతులకి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలతో కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు. బెంగాల్‌లో బీజేపీకి అనుకూల పరిస్థితులు లేవన్నారు. అక్కడ బీజేపీ గెలిచిందంటే.. అది ఓట్ల చోరీ వల్ల మాత్రమే అని టీపీసీసీ చీఫ్ కుండబద్దలు కొట్టారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

అక్షరకలం

# శిక్షణ శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన. ఐటిడిఎ, పిఓ, బి.రాహుల్,



**అక్షర కలం / భద్రాచలం**

గిరిజనవిద్యార్థినివిద్యార్థులుసమ్మర్ క్యాంపులో ఎంచుకున్న కళలను శిక్షకులుఅందించినసలహాలుసూచనలను పాటించి నేర్చుకున్న కళలను మననం చేసుకొని ప్రతిరోజు క్రమం తప్పకుండా సాధనచేస్తేతప్పనిసరిగా మీరునేర్చుకున్నకళలుమీకుభవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని ఐటీడిఏ ప్రాజెక్టుఅధికారిబి.రాహుల్, విద్యార్థినీవిద్యార్థులకుసూచించారు.మంగళవారం నాడు భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాల మరియు వికాసం పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ క్యాంపు వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులు నేర్చుకుంటున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్,డాన్స్,పాటలు మరియు కంప్యూటర్ శిక్షణతరగతులనుఆయనపరిశీలి ంచారు.ఈసందర్భంగ ాఆయనమాట్లాడుతూ విద్యార్థినీవిద్యార్థులమేధాశక్తి మరియు ప్రతిభనువెలికితీయడానికి సమ్మర్ శిక్షణాక్యాంపులలోనిష్ణాతులైన శిక్షకులచేవివిధకోర్సులలోశిక్షణఅందిస్తున్నందునవిద్యార్థులుతప్పనిసరిగా శ్రద్ధతోనేర్చుకొవాలనిఆయనవిద్యార్థులకు సూచించారు.అనంతరం కంప్యూటర్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు కంప్యూటర్ రెజంతో పాటు వర్డ్స్ మరియు అభ్యాసాలను కూడా అర్థమయ్యే రీతిలో ప్రాక్టికల్ గా విద్యార్థుల చేత చేయించాలని అన్నారు.ఆర్ట్స్ మరియు క్రాఫ్ట్ డాన్స్ సంబంధించిన మెలకువలు పిల్లలు క్రమశిక్షణతో నేర్చుకోవడంతో వారి యొక్క మెరుగుదలను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్,క్యాంప్ ఇంచార్జ్ నాగరాజు,పిడి వసంత్,మహాలక్ష్మి పిఈటి,ఆర్పిలునటం రాజ్,విజయలక్ష్మి,నాగలక్ష్మి,సుజాత మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి- జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల విషయంలో లబ్ధిదారుల నుంచి వారం రోజుల్లో ఇల్లు నిర్మించుకునేందుకు ఇష్టం లేదని సమ్మతి లేఖలు తీసుకుని అవసరమైతే రద్దు చేయాలని తెలిపారు. అలాగే ప్రారంభం కాని ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని, ఎల్ 1, ఎల్ 3 కేసులపై అధికారులు త్వరితగతిన స్పందించి పైస్థాయికి పంపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఆర్డీవోలు నిరంతరం సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల చివరి వారంలో





గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీల్లో వార్డ్ అధికారులు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి బిల్లులు అందుతున్నాయని, ఎక్కడైనా బ్యాంక్ సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణ అధికారి పీడి రాజ్ కుమార్, డిఈ వెంకటేశ్వర్లు, ఖాన్ తదితరులు ఉన్నారు.


# ఆదర్శ నేత భూక్య బావ్ సింగ్



**అక్షర కలం/ కారేపల్లి:**

తను బతికినంత కాలం పేద ప్రజల కోసం, ప్రజా సమస్యలపై పోరాడిన నికారుసైన కమ్యూనిస్టుగా అందరికీ ఆదర్శ నేత భూక్య బావ్ సింగ్ అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కె నరేంద్ర కొనియాడారు. భూక్య బావ్ సింగ్ నాలుగో వర్ధంతి సభ నాను నగర్ తండాలో మంగళవారం పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు అధ్యక్షతన జరగా కె నరేంద్ర మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో ఏలూరు లక్ష్మీనారాయణ గారి నాయకత్వంలో జరిగిన ప్రజా పోరాటాల్లో కడవరకు సమరశీల పోరాటాలు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని, సిపిఎం అమరజీవి మాలోతు నాను నాయక్ పేరు మీద నిర్మించిన నాను నగర్ తండా వ్యవస్థాపకునిగా పేరు పొందారని తెలిపారు. ప్రస్తుతం అమెరికా ప్రపంచంపై పెత్తనం చేయాలని వ్యవహరిస్తూ ఇరాన్ పై ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం, గతంలో గాజా పై ఇజ్రాయిల్ దాడి, వెనిజులా అధ్యక్షుని అపహరించడం, క్యూబాను నాశనం చేస్తామని ట్రంపు వ్యవహరిస్తున్న తీరు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచానికి ఎంత ప్రమాదమో తెలియజేస్తున్నదని దీనికి మన ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాకు అంటగాగి లొంగిపోయి అమెరికా విధించిన అంక్షలకు లొంగిపోయి, ఇరాన్ పై దాడికి ముందు రోజు ఇజ్రాయిల్ లో పర్యటించి ప్రపంచ దేశాల ముందు భారతదేశ విదేశాంగ విధానాన్ని తాకట్టు పెట్టడం వంటివి ప్రపంచ దేశాలలో భారత దేశ పలుకుబడిని కృంగదీసిందని విమర్శించారు. 11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న మోడీ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకురావడం, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నడ్డి విరిచి జిరాంజీ బిల్లు తేవడం, గతంలో వాగ్దానం చేసిన విధంగా రైతుకు కనీసం మద్దతు ధర చట్టం చేయకపోవడం వంటి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అంబానీ, ఆధానీల వంటి కార్పోరేట్లకు దేశ సంపదను అప్పనంగా కట్టబెట్టడం, దీన్ని ప్రశ్నించకుండా హిందూ మతానికి సంబంధం లేని హిందుత్వను అవలంబిస్తూ ప్రజలను విభజిస్తూ పాలన సాగిస్తున్నారని, ఇందులో భాగమే పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత ధరలు పెరిగినప్పటికీ ప్రశ్నించని పోరాడని మూఢత్వంలోకి దేశాన్ని తీసుకెళ్తున్నారని కార్మిక కర్షక ఐక్యతతో అమెరికన్ సామ్రాజ్యవాదం మోదీ ప్రభుత్వ మతోన్మాద విధానాలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు 420 హామీలను ఇచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను గాలికొదిలి ఫ్యూచర్ సిటీ, మూసి ప్రక్షాళన అంటూ కాలమెలదీస్తున్నదని ఆ పనులు కూడా పురోగతిలో లేవని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు ఐక్యత పోరాడాలని, సీతారామ ప్రాజెక్టు నీళ్లు కారేపల్లి మండలానికి రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జిల్లా మంత్రులు అడ్డుకుంటున్నారని ఆ నీళ్లు వచ్చే వరకు మండల ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా పోరాటాలు నిర్వహించాలని అప్పుడే భూక్య బావ్ సింగ్ కు ఇచ్చే నిజమైన నివాళి అని అందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు. స్థూపం ముందు జెండాను పూర్తిగా భీమా ఆవిష్కరించగా, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వల్లబోయిన కొండలరావు, అజ్మీర శోభన్ బాబు, శాఖ కార్యదర్శులు సురభాక సర్వయ్య, బానోత్ కిషన్, పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, భూక్య బావ సింగ్ కుటుంబ సభ్యులు హరిచంద్, హుస్సేన్, రాచర్ల రణధీర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కంగ్రాజుల స్వామి వారి ఉత్సవ వాల్పోస్టర్ ను ఆవిష్కరించిన ఐటిడిఎ, పిఓ, బి.రాహుల్,



**అక్షర కలం / భద్రాచలం**

రెండు సంవత్సరాలకుఒకసారిజరిగే బాల కోర్రాజుల స్వామినాయకపోడు తెగ ఇలవేల్పుల జాతరను చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులు అందరూకలిసిఘనంగాజరుపుకుంటారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్,అన్నారు.మంగళవారం నాడు తన ఛాంబర్ లోనాయకపోడు బాల కోర్రాజుల స్వామి వారి ఉత్సవ కమిటీసభ్యులసమక్షంలోవాల్పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకపోడు తెగ వంశస్థులు వారి ఇలవేల్పులు అయినా బాల కుర్రాజుల స్వామి కటాక్షం వలన వారి కుటుంబాలు అందరూ క్షేమంగా ఉండటానికి మరియు పాడిపంటలు సమృద్ధిగా పండడానికి ప్రత్యేకంగా ఆదివాసి నాయకపోడు ఆరాధ్య దైవమైన బాల కుర్రాజుల స్వామిని ఈనెల ఏడవ తేదీ నుండి పదిహేనోవతారీకు వరకు వారం రోజులపాటు పూజలు చేసి పదిహేనో వ తారీకు చివరి రోజు పెద్ద ఎత్తున అగ్నిగుండం ప్రవేశంతో సంబరాలుముగిస్తారనిఆ యనఅన్నారు.ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ ఉత్సవ కమిటీ సభ్యులు తెల్లం. రమణయ్య,పుల్లయ్య,మారయ్య, పూజారి కొండయ్య,లక్క.ారామకృష్ణ, పాశం.భరత్,జమ్మల.శ్రీను,ముర్ల. రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియంని సందర్శించిన ప్రొఫెసర్ అర్జున్ రావు,

**అక్షర కలం / భద్రాచలం**

ఐటీడీఏ ప్రాంగణంలోఏర్పాటుచేసిన గిరిజన మ్యూజియాన్ని అభివృద్ధి మరియుపర్యాటకులకుప్రతిబింబించేలా మరిన్ని సౌకర్యాలు సమకూర్చి చూపరులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయడానికి పరిశీలనకు రావడంజరిగిందనితెలంగాణహెరిటేజ్ శాఖ సంచాలకులుప్రొఫెసర్అర్జున్ రావు అన్నారు.మంగళవారం నాడు ఐటీడీఏప్రాంగణంలోని



గిరిజనమ్యూజియంలోపొందుపరిచినవివిధకళాఖండాలను ఆదివాసి పెయింటింగ్ చిత్రాలను, పాత తరం గిరిజనులు వాడేవివిధపనిముట్లనుపూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మ్యూజియం అభివృద్ధి మరియు పర్యాటకులకు ఆకర్షించే విధంగా చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఐటీడీఏ పీవో బి రాహుల్తో ప్రత్యేకంగాచర్చించడం జరిగిందని, అదేవిధంగాపురావస్తు శాఖ ఆధ్వర్యంలో చేపట్టవలసిన పురావస్తు అన్వేషణలు(ాతీ ఎఛ్టువశీశ్రీశీస్త్రఅఎషశ్రీ జుఇజూశ్రీశీతీఖ్అశీఅం) నిర్వహణపై మరియు వారసత్వసంపదపరిరక్షణ కుఅవసరమైన చర్యల గురించి పూర్తిస్థాయిలో చర్చించినివేదికలురూపొంది ంచిగిరిజనమ్యూజియంఅభివృద్ధికిప్రణాళికలురూపొందిస్తున్నట్లుఆయనఅన్నారు.ఈకార్యక్రమంలో ఉపసంచాలకులు (మ్యూజియం)పగడం.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి.

## రైతులు వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి.

## లారీలు, గన్నీ సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మంగళవారం గద్వాల మండలంలోని చెనుగోనుపల్లి, అనంతపురం1, బసల్ చెరువు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కేంద్రాల్లో ధాన్యం నిల్వలు అధికంగా ఉండి, లారీలు తక్కువగా ఉండటం వలన కొనుగోలు ప్రక్రియ ఆలస్యమై రైతులు చాలా రోజుల పాటు వేచి ఉండాల్సి వస్తున్నదని గమనించిన కలెక్టర్, అవసరమైన మేరకు అదనపు లారీలు ఏర్పాటు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంకు రోజుకు కనీసం నాలుగు లారీలు పంపించి రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యమును సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. రైతులు ఎండలో ఎక్కువసేపు వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం ఎక్కువగా వచ్చిన కేంద్రాలకు ప్రాధాన్యత ఇచ్చి, సమీప మిల్లులకు పంపడం ద్వారా సమయం ఆదా అవుతుందన్నారు. ప్రతి కేంద్రానికి నిర్దిష్టంగా సమీపంలోని మిల్లులను కేటాయించి, అధికారిక ఆదేశాల ప్రకారం మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యమును లారీల్లో తరలించాలన్నారు. గన్నీ





సంచుల కొరతపై స్పందించిన కలెక్టర్ పాత, దెబ్బతిన్న సంచులను వాడకుండా కొత్త గన్నీలు వెంటనే సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రాల వారీగా అవసరాన్ని అంచనా వేసి సరిపడా గన్నీలను పంపిణీ చేయాలని సూచించారు. కేంద్రాల్లోనీ రిజిస్టర్లలో రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు, మిల్లులకు రవాణా చేసిన వివరాలు, ఫోన్ నంబర్లు, తదితర తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి రోజూ కేంద్రంలో ఉన్న ధాన్యం నిల్వలు, తేమ శాతం వచ్చిన పరిమాణం, పంపిన లోడ్ల వివరాలను నమోదు చేసి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలియజేసి సంబంధిత ఉన్నతాధికారులతో తక్షణ పరిష్కారం పొందాలని ఆయా కేంద్రాల ఇన్చార్జిలకు, అధికారులకు సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం వర్షం పడితే తడవకుండా సాయంత్రం ఇంటికి వెళ్లే ముందు టార్పాలెన్స్ కప్పి వెళ్లాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షణ చేస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే, అవకతవకలకు పాల్పడితే సంబంధిత కేంద్రాల ఇన్చార్జిలు, అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. అనంతపురం కొనుగోలు కేంద్రం సమీపంలో ఉన్న రైతువేదికలో ఉంచిన గన్ని సంచులు, టార్పాలెన్స్, తదితర కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఆయా కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యంను, లారీల్లో మిల్లులకు తరలిస్తున్న ధాన్యం బస్తాలను పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడారు. ఈ తనిఖీలో డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, డిపిఎం అరుణ, ఏఈఓ లు ఉషశ్రీ, రవి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నంగల గడ్డ ఆశ్రమ పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.

**అక్షర కలం / ఇల్లెందు.**

మండలంలోని చెన్నంగుల గడ్డ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో 2003 ---2004 వ సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా కోలాహలంగా, సంతోషాల మధ్య నిర్వహించారు. పాఠశాలలో గడిపిన అప్పటి జ్ఞాపకాలను ఒకరినొకరు గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ మోకాళ్ళ తిరుమలరావు మాట్లాడుతూ ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులందరూ మరల ఒకే వేదికపై కలవడం సంతోషకరమన్నారు. విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు.



విద్యార్థులు వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచి కన్న తల్లిదండ్రులు, పుట్టిన ఊరు, విద్య నేర్పిన గురువులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో గురువులు నేర్పిన పాఠాలను అర్థం చేసుకొవాలని కోరారు. అనంతరం పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి నామా నాయక్, హెచ్ యం ముత్తయ్య, రవీందర్, వెంకటేశ్వర్లు, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి కావాలి

**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేసేందుకు మే 2026లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనపు కలెక్టర్ బి. నర్సింగ్ రావును ఉపాధ్యక్షుడు, ప్రత్యేక అధికారిగా, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి వేణుగోపాల్ మరియు జిల్లా ఉపాధి కల్పన అధికారి చరణ్ దీప్‌లను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మే 1 నుంచి 31వ తేదీ వరకు సభ్యత్వ నమోదు ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ విధానాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ సులభంగా కొనసాగించేందుకు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక డేటా సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి తాత్కాలిక డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, చురుకుగా పాల్గొని రెడ్ క్రాస్ సేవలకు మద్దతు ఇవ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెడ్ క్రాస్ సంస్థ యుద్ధాలు,ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితులు వంటి సందర్భాల్లో జాతి,మతం,వర్ణ భేదాలు లేకుండా బాధితులకు సహాయం అందిస్తుందని తెలిపారు.ఆరోగ్య పరిరక్షణ, వ్యాధి నివారణ, విపత్తు సిద్ధత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తోందని తెలిపారు. సభ్యత్వ రుసుములు పేట్రన్ రూ.25,000, వైస్ పేట్రన్ రూ.12,000, లైఫ్ మెంబర్ రూ.1,000, సంస్థాగత సభ్యత్వం సంవత్సరానికి రూ.5,000 ఉంటుందని తెలిపారు.

# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం అమ్మవారి పట్టం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కలాలి రామచంద్ర గౌడ్, గీత కార్మిక సంఘం నాయకులు గౌడ సంఘం నాయకులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బిజెపికి మరింత శక్తి !

**బెంగాల్,తమిళనాడు, కేరళం ప్రజలు మార్పు కోరుకున్నారు. ఈ మార్పు ఎక్కువగా బిజెపికే లాభించింది. ముఖ్యంగా బెంగాల్, తమిళనాట పాలకుల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. కేవలం కుటుంబ పాలనతో ప్రజలను విస్మరించిన మమత, స్టాలిన్‌లకు ప్రజలు గట్టి బుద్ది చెప్పారు. బిజెపికి కొత్త శక్తిని ఇచ్చారు. దేశమంతా ఎన్నికల ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూసినా..అందరి దృష్టి కేవలం బెంగాల్‌పైనే ఉంది. బెంగాల్లో మమతా బెనర్జీని బిజెపి మట్టికరిపిస్తుందా లేదా అని ఎదురు చూశారు. అనుకున్నట్లుగానే, మోడీ, అమిత్ షా ద్వయం బెంగాల్లో కూడా పాగా వేశారు. అస్సాంలో పట్టు నిల్పుకున్నారు. కలకత్తా కాళీ కరుణించింది. బిజెపికి పగ్గాలు అప్పగించింది. ఇక డబుల్ ఇంజిన్ సర్కార్ అక్కడా మార్పు కోసం యత్నించ నుంది. దేశంలో నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి జరిగిన ఎన్నికల ఫలితాలు మార్పును సూచించాయి. ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా ఫలితాలు వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ ఖాతాలో మరో రాష్ట్రం పడగా, తమిళనాడులో టివికె పార్టీ తొలి ప్రయత్నంలోనే అధికారం దక్కించుకోబోతోంది.**

ఇక్కడ డిఎంకె మళ్లీ విజయం సాధిస్తుందన్న అంచనాలు తలకిందులయ్యాయి. కేరళంలో దశాబ్దం తరవాత కాంగ్రెస్ కూటమి అధికారం లోకి రాబోతోంది. ఇక అసోం, పాండిచ్చేరిలో బిజెపి అధికారం నిలుపుకుంది. మొత్తంగా బెంగాల్లో మమత, తమిళనాట స్టాలిన్‌ల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. ఇది వారి స్వయంకృత ఓటమిగానే చూడాలి. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు కేరళం విజయం ఆ పార్టీకి ఊరటనిచ్చే అంశం. తమిళనాట పార్టీ పెట్టిన రెండేళ్లలోనే అధికారం చేపట్టబోతున్న విజయ్ ఓ రకంగా చరిత్ర సృష్టించారనే చెప్పాలి. నిరంకుశంగా పాలించడంతో పాటు కేవలం దక్షిణాది, హిందీ వ్యతిరకత ప్రదర్శించిన డిఎంకెకు ప్రజలు గుపాఠం చెప్పారు. బెంగాల్లో మమతా బెనర్జీ ఏకపక్ష రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. బంగ్లాదేశ్‌కు సరిహద్దు రాష్ట్రంగా ఉన్న బెంగాల్లో అవినీతి, అధికార దురహంకారం పెచ్చుమీరాయి. 15 ఏళ్లపాటు రాజ్యమేలిన బెంగాల్లో మమతా బెనర్జీ రాష్ట్రాన్ని మాఫియా కోటగా తయారు చేసుకున్నారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదు. ఓట్ల కోసం అక్ర చొరబాటుదారులను చేరదీశారు. వారికి ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు మంజూరయ్యాయి. బంగ్లా వసలదారుల పెత్తనంలో సొంత రాష్ట్రం ప్రజలు నలిగి పోయారు. పరాయి ప్రజలుగా మారారు. అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు నిత్యకృత్యం అయ్యాయి. ఇవన్నీ ఎదరించిన వారిని మట్టు పెట్టారు. దాడులు, విధ్వంస రచన సాగింది. అందుకే వీటిలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. వరుసగా నాలుగోసారి మమతా బెనర్జీ అధికారాన్ని అందుకుంటారా? లేకుంటే మమత పాలనకు బీజేపీ చరమ గీతం పాడనుందా? అంటూ ఈ రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దాదాపు 50 ఏళ్ల పాటు.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని రెండు పార్టీలే పాలించాయి. 34 సంవత్సరాలు జ్యోతిబసు నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్, ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని ఏలాయి. కానీ ఈ సారి పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ పాగా వేయడంతో అక్కడ కొత్త చరిత్ర లిఖితం కాబోతోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర పోరు నడించింది. ఆ సమయంలో బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దాదాపుగా ఐదేళ్లుగా అక్కడ బిజెపి వివిధ సమస్యలపై పోరాడుతూ వచ్చింది. అందుకు ఫలితం దక్కింది. బెంగాల్లో బిజెపి కాషాయ జెండా ఎగరేయడం ఓ చరిత్రగా చూడాలి. ఇకపోతే ఈ విజయం ఓ రకంగా మోడీ, అమిత్ షాల పట్టుదల, వ్యూహాత్మక రాజకీయాలకు నిదర్శనంగా చూడాలి. రాష్ట్రంలో గత మూడు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన టీఎంసీ నాలుగోసారి విజయంపై ధీమాగా ఉన్నప్పటికీ ప్రజలు ఛీకొట్టారు. మరోవైపు బెంగాల్‌లో పాగా వేయాలని శక్తియుక్తులన్నీ ధారపోసిన బీజేపీ కూడా తనదే విజయం అనిచాటుకుంది. ప్రధాని మోడీ, అమిత్ షాలు ఇక విజయోత్సవాల్లో పాల్గొనడానికి వస్తామని చెప్పారు. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎక్కువశాతం మాత్రం బీజేపీకే అనుకూలంగా వచ్చాయి. అయితే, తాము 200 పైచిలుకు స్థానాల్లో గెలవబోతున్నామని సీఎం మమత ప్రకటించారు. కానీ ఓటర్లు బిజెపికే పట్టం కట్టారు. ఇక కేరళ విషయానికి వస్తే ఎన్నికల అయిపోగానే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తన పేరు వెనుక సీఎం అనే పదాన్ని తొలగించు కున్నారు.. వృద్ధాప్యంతో పాటు పలు అవినీతి, కుంభకోణాల కారణంగా అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. కేరళలో ఎల్‌డిఎఫ్ లేదా యూడిఎఫ్ అధికారం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత పదేళ్లుగా సినరయ్ విజయ్ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ప్రజలు మార్పు కోరుకోవడంతో యూడిఎఫ్‌కు మళ్లీ అధికారం దక్కడం ఖాయమయ్యింది. ఇక తమిళనాడు లో ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందే రిసార్టు రాజకీయాలు మొదలయ్యాయి. ఈసారి రాష్ట్రంలో హంగ్ వస్తుందని.. తానే కింగ్ మేకర్ అవుతానన్న ధీమాతో ఉన్న టీవీకే అధ్యక్షుడు దళపతి విజయ్, తన ఎమ్మెల్యేలందరిని రిసార్టుకు తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా ఆయనే కింగ్ అయ్యారు. అయితే పూర్తి మెజార్టీకి దూరంలో ఉన్నారు. దీంతో ఇతర పార్టీలతో జట్టుకట్టక తప్పనిపరిస్థితి ఏర్పడింది. ఈక్రమంలో అన్న డిఎంకె కూడా రెండోస్థానంతో సత్తా చాటింది. ఎప్పుడూ ద్విముఖ పోరు జరిగే తమిళనాడులో



ఈసారి త్రిముఖ పోరు సాగింది. దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను డీఎంకే లేదా అన్నాడీఎంకే పార్టీలే శాసిస్తుండగా.. వీటి మధ్యలోకి ఈసారి'తమిళ వెట్రి కళగం' (టీవీకే) పార్టీతో సినీనటుడు విజయ్ ప్రవేశించారు. సీఎం స్టాలిన్ నేతృత్వంలోని అధికార డీఎంకేదే ఈసారి కూడా అధికారమని మె జారిటీ ఎగ్జిట్‌పోల్ సర్వేలు ప్రకటించాయి. 'యాక్సిస్ మై ఇండియా' మాత్రం విజయ్ పార్టీ ఏకంగా 120 వరకు సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. విజయ్ పార్టీ గెలవడంతో ఇప్పుడు తమిళనాడు లో సరికొత్త రాజకీయ శకం మొదలైనట్లే. మొత్తంగా ఫలితాలు బిజెపిలో ఆశావహ దృక్పథాన్ని నిలిపాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా కొంత తోడ్పడిందనే చెప్పాలి.

# హిందుత్వం మతము కాదు అది జీవన విధానం..... చేజర్ల పీఠాధిపతి శ్రీనివాసానంద స్వామీజీ

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నాగార్జునసాగర్ : హిందుత్వం, హిందూ ధర్మం, భారతీయ తత్వం ఒక మతము కాదని అది జీవన విధానమని సిద్ధాశ్రమం చేజర్ల పీఠాధిపతి, శ్రీశైల రాష్ట్ర సాధు పరివార్ అధ్యక్షులు శ్రీనివాసనంద స్వామీజీ అన్నారు. నందికొండ మున్సిపాలిటీ, నాగార్జునసాగర్, హిల్ కాలనీలో రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన హిందూ సమ్మేళనం







కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై వ్యాఖ్యానించారు. స్థానిక హిందూ సమ్మేళనం కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హిందూ ధర్మం గురించి, భారతదేశం గురించి విద్యార్థులు, మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ కోలాట నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసానంద స్వామీజీ మాట్లాడుతూ భారతదేశంలోని హిందువులందరూ ఉద్యోగాలను, అధికారాలను, అహాన్ని, ఆస్తులను పక్కనపెట్టి హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం కోసం ముందుకు రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఒక ఉపాధ్యాయుడు తన బోధన ద్వారా ఒక జనరేషన్ మొత్తానికి జ్ఞానాన్ని అందజేస్తాడని, ఒక ఇంజనీరు ఎన్నో ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తారని, ఒక తల్లి తలుచుకుంటే తన సంతానాన్ని సరి అయిన ధర్మం మార్గంలో నడపగలుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు మంచి సంస్కారం, ధర్మం కలిగిన పిల్లలను ఈ సమాజానికి అందించాలన్నారు. ముక్కోటి దేవతలు గోమాతలో ఉన్నారని ప్రస్తుతం అటువంటి గోమాతల పరిస్థితి దీనంగా తయారైందన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఏడు లక్షల హెక్టార్ల భూమి దేవాలయాల భూముల పేరున ఉండగా గోమాతలు రోడ్డు పక్కన చెత్తకుప్పల వద్ద ప్లాస్టిక్ వస్తువులు తింటూ, కబేలాలకు తరలిపోతు ఉంటే మన ధర్మం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. హిందూ ధర్మానికి స్వతంత్రం లేకుండా చేశారన్నారు. ప్రతి ఒక్కరికి హిందూ దేవాలయాలలో స్వతంత్రం కావాలని ఒక్క రూపాయి ఖర్చు లేకుండా భగవంతుని దర్శనం చేసుకునే స్వతంత్రం ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన అన్నారు. మస్తకజ్ఞానాన్ని పుస్తక రూపంలో మార్చి ప్రపంచ దేశాలకు విజ్ఞానాన్ని అందించిన ఆచార్య నాగార్జునుడు నడయాడిన నేలలో సాగర్ వాసులు ఉన్నందుకు గర్వపడాలని ప్రతి ఒక్కరూ అర్ధవంతంగా జీవించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే ఉత్తమమైన ప్రాచీనమైన ధర్మం హిందూ ధర్మమని ఈ ధర్మంలో చిన్నచిన్న లోపాలు ఉంటే అన్నింటిని సర్దుకొని పోయి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో నల్లగొండ సింధూర హాస్పిటల్ డాక్టర్ సింధూర, ఆర్ఎస్ఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ, స్థానిక హిందూ సమ్మేళన్ కార్యవర్గ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపల్లి దిశగా చర్యలు....

**- తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ.....**

**- చైర్ పర్సన్ సీత దయాకర్ రెడ్డి....**

మెదక్ /కొల్చారం మే 05(అక్షర కలం):-



నర్సాపూర్ బాలల సంరక్షణ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడే దిశగా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం నర్సాపూర్ పట్టణంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు కంచర్ల వందన గౌడ్, మద్రిపల్లి చందన, అపర్ణ, బి. వచన్ కుమార్ కమిషన్ సభ్యులు విస్తృతంగా పర్యటించారు. నర్సాపూర్ పర్యటనకు విచ్చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతారెడ్డికి మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ స్వాగతంపలికారు.ముందుగా నర్సాపూర్ పట్టణంలోవికాసం వికలాంగుల పునరావాస కేంద్రం సందర్శించి బాల బాలికల సంరక్షణ కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. శారీరక వైకల్యం కలిగిన వికలాంగ చిన్నారిని చూసి చే లించిన హృదయంతో ఆ చిన్నారికి ఆపరేషన్ ద్వారా వైకల్యాన్ని సరిచేసి పౌష్టికాహారం అందించి విద్యాబుద్ధుల నేర్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం భవిత కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతోముచ్చటించారు.భవిత కేంద్రాలు ఆదర్శవంతంగా పనిచేస్తున్నాయని చిన్నారులకు ఆటపాటలతో కూడిన నైపుణ్యాలు నేర్పుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. శివంపేట బేతని సంరక్షణ ఆశ్రమం పరిశీలించారు.ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని కమిషన్ సభ్యులు జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ బాలల హక్కుల ఉల్లంఘనలు, పౌష్టికాహార లోపం, మరియురాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ, మెరుగైన విద్య, ఆరోగ్యం, మరియు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం పిల్లలపై దాడులను అరికట్టడానికి కమిషన్ కట్టుబడి ఉందని, ప్రతి 6 నెలలకు లేదా ఏడాదికి ఒకసారి సంరక్షణ కేంద్రాల పనితీరును సమీక్షిస్తామని కమిషన్ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో మహిళా శ్రీ శిశు సంక్షేమ అధికారి హేమ భార్గవి, రామాయంపేట సిడిపిఓ స్వరూప, డిసిపిఓ నాగరాజు,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో జూదంపై పోలీసుల ఉక్కుపాదం.....

**- ఐదుగురు అరెస్ట్ -- రూ.37,335 స్వాధీనం....**

మెదక్ /కొల్చారం మే05(అక్షరకలం):-



మెదక్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో బొమ్మా బొరుసు జూదం ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.37,335 నగదు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారు ధర్మకర్ వెంకట్, హుస్సేన్, శేఖర్, రంగారాం, రాజు అని చెప్పారు. ఈ ఘటనపై మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జూద కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం.....

**- మెదక్ శాసనసభ్యులు మైనపల్లి రోహిత్ రావు....**

**- చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**



మెదక్ / కొల్చారం మే05(అక్షర కలం):-

రామాయంపేట మండల కేంద్రంలో ని తాసిల్దార్ కార్యాలయంలోమంగళవారం మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామాయంపేట మండలంలో మొత్తం 96 చెక్కలకు గాను 96,11,136 కోట్ల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు ఒక వరమని పేద కుటుంబాలపై పెళ్లి భారాన్ని తగ్గించడం కోసమే కళ్యాణ లక్ష్మి పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.



# రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం.....

**- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు......**

మెదక్ /కొల్చారం మే05(అక్షర కలం):-

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాయ గార్డెన్ లో ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, అధ్యక్షతన నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , వివిధ ప్రజాప్రతినిధులు అధికారులు రైతులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ,రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని అన్ని రకాల సబ్సిడీలు ఆర్థిక, ఆధునిక సాంకేతిక రంగంలో నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచే దిశగా రైతులకు మేలు చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అన్నారు. రైతులు ప్రయత్నం చేయక పోతే భవిష్యత్తు లో భూమి మొత్తం నిస్థార మవుతుందని,తక్కువ పెట్టుబడి తో ఎక్కువ పంటలు పండించేలా రైతులు ముందుకెళ్లాలని, ఆర్గానిక్ పంటల సాగు పై రైతులు ద్రుష్టి పెట్టాలన్నారు.భూములను రక్షించి



ప్రకృతి వ్యవసాయం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, పై అవగాహనా కలిపించు కోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమాలను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని, ఒకే పంట కాకుండా పంటల మార్పిడి చేయాలన్నారు. ఒకే పంటతో జరిగిన నష్టాన్ని అధికారులు రైతులకు వివరించాలన్నారు. పండ్లు కూరగాయలు పూలు లతో ఆయిల్ పామ్ పంటలను కూడా పండించడం



ద్వారా అధిక లాభాలను అర్జించవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటలో ఇతర పంటలను కూడా పండించవచ్చని, కోతుల బెడద నుండి పంటలను కాపాడడానికి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ రైతుల బాగు కోరి ఆయిల్ ఫామ్ పంటను రాష్ట్ర ప్రభుత్వం పరిచయం చేసిందన్నారు ఈ పరిచయం దినదినాభివృద్ధి చెందుతూ. మన జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు అన్నారు.రైతులు ప్రస్తుతం ఉన్న పంటలే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపుతూ అభివృద్ధి దిశగా ముందుకు పోవాలన్నారు అంతర్ పంటలు వేస్తూ ఆయిల్ ఫామ్ సాగు చేస్తే లాభాలు బేశరతుగా ఉంటాయని ఈ సందర్భంగా వెల్లడించారు. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ప్రత్యామ్నాయ ఇతర పంటలపై రైతులు మొగ్గు చూపుతూ సాగు చేస్తూ అధిక లాభాలు ఆర్జించాలని తెలిపారు.అంతకుముందు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, కౌన్సిలర్లూ తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట

# ఆరెంజ్ క్యాప్‌తో అభిషేక్ శర్మ

# పర్పుల్ క్యాప్‌తో ఇషాన్ మలింగా!

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తన అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తూ.. ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తుంది. వరుసగా 5 విజయాలతో అదరగొట్టింది ఎస్ఆర్‌హెచ్ టీమ్. కేవలం మ్యాచ్‌ల్లో విజయాలతోనే కాకుండా.. వ్యక్తిగత అవార్డుల పరంగా కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆధిపత్యం చాటుతోంది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్ రేసుల్లో టాప్‌లో సన్‌రైజర్స్ నిలిచింది.బ్యాటింగ్ విభాగంలో స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 9 మ్యాచ్‌ల్లో ఏకంగా 209.35 స్ట్రైక్ రేట్ తో 425 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు మంచి ఆరంభాలు అందిస్తున్నాడు. ఇక అభిషేక్ శర్మకు తోడుగా కాటేరమ్మ కొడుకు హెన్రిచ్ క్లాసెన్ కూడా సూపర్ ఫామ్‌తో అదరగొడుతున్నాడు. క్లాసెన్ కూడా 414 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతూ ఉన్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో మిడిల్ ఓవర్లలో జట్టుకు స్థిరత్వాన్ని అందిస్తూ భారీ స్కోర్లను అందిస్తున్నాడు. మరోవైపు బౌలింగ్ విభాగంలో ఇషాన్ మలింగా కళ్లు చెదిరే ప్రదర్శనతో పర్పుల్ క్యాప్ రేస్‌లో మొదటి స్థానానికి దూసుకొచ్చాడు. 9 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి టాప్‌లో నిలిచాడు. అతని బౌలింగ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. డెత్ ఓవర్లలో మలింగ వేసే యార్కర్లు, వేరియేషన్స్ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నాయి. అలాగే బౌలింగ్‌లో ఇషాన్ మలింగా తర్వాత భువనేశ్వర్ కుమార్, జోఫ్రా ఆర్చర్‌లు కూడా వికెట్ల వేటలో దూసుకొస్తున్నారు.








# మహిళలు స్నానం చేస్తుండగా వీడియో తీస్తూ దొరికిపోయిన శ్రీలంక క్రికెటర్లు

ఆటతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నా, బుద్ధి మాత్రం మారలేదు. ఇద్దరు క్రికెటర్లు చిల్లరపనులతో పరువు పోగొట్టుకున్నారు. శ్రీలంక క్రికెట్ జట్టుకు చెందిన ఇద్దరు ఆటగాళ్లు అరెస్ట్ కావడం కలకలం రేపుతోంది. శ్రీలంక అండర్-19 క్రికెట్ జట్టుకు చెందిన ఇద్దరు ఆటగాళ్లు దొంగతనంగా ఒక మహిళా డాక్టర్ వీడియో రికార్డ్ చేస్తూ పట్టుబడ్డారు. ఒక అవమానకరమైన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన నారాహేన్‌పిట ప్రాంతంలోని ఒక హోటల్‌లో జరిగినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఒక మహిళా డాక్టర్ ఫిర్యాదు చేయడంతో క్రికెటర్ల బాగోతం బయటపడింది. బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్నప్పుడు మహిళల వీడియో రికార్డ్ చేస్తున్నారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. ఒక ప్రొఫెషనల్ కాన్ఫరెన్స్ కోసం పలువురు మహిళా డాక్టర్లు ఆ హోటల్‌లో బస చేసినట్లు తెలుస్తోంది. ఆ బాత్‌రూమ్‌లో ఉన్న చిన్న చిన్న రంధ్రాలు, ఖాళీ స్థలాన్ని వాడుకుని ఈ ఆటగాళ్లు మొబైల్ ద్వారా మహిళలు స్నానం చేస్తున్న వీడియోలను రికార్డ్ చేశారు. ఇద్దరు శ్రీలంక క్రికెటర్లు మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, అక్కడి కోర్టు రూ. 5 లక్షల వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేశారు. ఈ కేసు తదుపరి విచారణ మే 25కు వాయిదా వేశారు. రికార్డు చేసిన వాటిలో ఏదైనా వీడియోను ఇంటర్నెట్‌లో షేర్ చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఈ యువ క్రికెటర్లు హోటల్‌లో కొంతమంది మగవారి వీడియోలను కూడా రికార్డ్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. శ్రీలంక క్రికెట్ బోర్డు మాజీ అధ్యక్షుడు షమ్మీ సిల్వాతో పాటు బోర్డులోని ఇతర అధికారులు ఇటీవల రాజీనామా చేశారు. శ్రీలంక క్రికెట్ ఇప్పటికే వివాదాల్లో చిక్కుకుంది. ప్రస్తుతం బోర్డు వ్యవహారాలను కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకుంది. కొంతకాలం కిందట నుంచి కేంద్రమే క్రికెట్ వ్యవహారాలను చూస్తోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# సొంత కథతో సిద్ధం అవుతున్న రామ్

దేవదాసుతో వెండితెరకు పరిచయమైన రామ్ తన ఎనర్జీతో, డ్యాన్స్‌తో, యాక్టింగ్‌తో టాలీవుడ్‌ను ఊపేశాడు. లవర్ బాయ్‌గా అమ్మాయిల మనసు గెలిచిన రామ్, ఇస్మార్ట్ శంకర్ తో మాస్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. కానీ, గడిచిన కొంతకాలంగా రామ్ కెరీర్ ఒక విచిత్రమైన సందిగ్ధంలో పడింది. వరుస ఫ్లాపులు.. అంచనాలు తప్పిన లెక్కలు. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రామ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్.



# ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా

బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పుడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది. ఇటీవల జరిగిన పలు సినీ వేడుకలు, ప్రైవేట్ పార్టీల్లో వీరిద్దరూ జంటగా కనిపించడంతో అభిమానులకు ముందే అనుమానం వచ్చింది. కొన్నిరోజులుగా వీరి రిలేషన్‌పై వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ, అధికారికంగా ఎక్కడా రివీల్ కాలేదు. ఇప్పుడు ప్రధాన మీడియా సంస్థలే కన్ఫర్మ్ చేయడంతో.. ఇద్దరి మధ్య రిలేషన్ నిజమే అనేలా ఫ్యాన్స్ కూడా ఫిక్స్ అవుతున్నారు. ఇద్దరు నటులు తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచినప్పటికీ, వరుసగా జంటగా కనిపిస్తుండటం మాత్రం వారి మధ్య ఏదో ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2026 ప్రారంభంలో ముంబైలో తారా సుతారియా తన కొత్త ఇంటికి మారిన సమయంలోనూ ఈ జోడీ సందడి చేయడం విశేషం. సోషల్ మీడియాలో నెటిజన్లు వీరిని 'పవర్ కపుల్' అంటుంటే.. వీరి క్లాసిక్, సైలెంట్ పర్సనాలిటీలు ఒకరికొకరు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ చేతినిండా అవకాశాలతో బిజీ బిజీగా ఉన్నారు. యష్ 'టాక్సిక్'లో తారా సుతారియా ఓ కీలక పాత్రను పోషిస్తోన్న విషయం తెలిసిందే. విషయం తెలిసిందే.

# జైహనుమాన్‌లో అక్షయ్ ఖన్నా ?

టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను హాలీవుడ్ రేంజ్‌లో విస్తరిస్తున్నారు. ప్రస్తుతం అందరి కళ్లు ఆయన ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'జై హనుమాన్'పైనే ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ సినిమాలో ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్‌కు సంబంధించి ఇప్పుడు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా నటనకు ఫిదా అయిన ప్రశాంత్ వర్మ, ఆయనను 'జై హనుమాన్' ప్రాజెక్టులోకి కూడా ఆహ్వానించినట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ యూనివర్స్‌లోని 'మహాకాళి' చిత్రంలో అక్షయ్ ఖన్నా 'శుక్రాచార్యుడి' గా కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అక్షయ్ ఖన్నా పోషించబోయే పాత్రపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 'మహాకాళి'లో ఆయన చేస్తున్న శుక్రాచార్యుడి పాత్రకు, 'జై హనుమాన్'లోని పాత్రకు ఏమైనా లింక్ ఉంటుందా? లేక ఇది సరికొత్త పాత్రనా? అన్నది మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రశాంత్ వర్మ తన యూనివర్స్‌లోని పాత్రలను ఒకదానితో ఒకటి అనుసంధానించడంలో దిట్ట కాబట్టి, అక్షయ్ ఖన్నా ఎంట్రీ ఈ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తోంది. కేవలం బాలీవుడ్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొనే కాకుండా, పాత్రకు ఉన్న వెయిటేజ్ కారణంగానే ఆయనను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. క 'జై హనుమాన్'లో కన్నడ స్టార్, 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ హనుమంతుడుగా చేస్తున్న విషయం తెలిసిందే. రిషబ్ శెట్టి లాంటి పవర్‌ఫుల్ పర్ఫార్మర్‌కు తోడు అక్షయ్ ఖన్నా వంటి వెర్సటైల్ యాక్టర్ తోడవ్వడం సినిమాకు పెద్ద అసెట్ కానుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## కార్మికుల ప్రాణాలు ముఖ్యం

### ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కీలక సమావేశం



**అక్షర కలం, చౌటుప్పల్**

పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రత గాలిలో దీపంగా మారిందని, వారి ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని ఐఎన్టీయూసీ నేతలు ఉద్ఘాటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో జరిగిన ఐఎన్టీయూసీ ముఖ్య సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా పాల్గొని మాట్లాడారు. స్థానిక పరిశ్రమలలో కనీస ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని పాషా ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం వచ్చే కార్మికులు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని పని చేయాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు.నోష్ పరిశ్రమ ఘటనపై ఆగ్రహం గత వారం రోజుల క్రితం చిట్యాల మండలం ఎలిమినేడు గ్రామంలోని నోస్ పరిశ్రమలో రియాక్టర్ పేలి తొమ్మిది మంది గాయపడగా, అందులో ఒకరు మృతి చెందడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని యాజమాన్యం పట్టించుకోవాలని, వారు పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు. పునరావృతమవుతున్న ప్రమాదాలు: ఇదే కంపెనీలో గతంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు గాయపడి ఇంకా కోలుకోకముందే, నెల రోజుల వ్యవధిలోనే మళ్ళీ ఇలాంటి ఘటన జరగడం యాజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.యాజమాన్యాలకు హెచ్చరిక ఇకనైనా పరిశ్రమల యాజమాన్యాలు మేల్కొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించా లని వారు కోరారు. లేనిపక్షంలో కార్మికుల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చామకూర రాజయ్య, చౌటుప్పల్ మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్లోడింగ్ పెంచండి

### సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశం

### మిల్లుల వద్ద అన్లోడింగ్, లారీలు, హమాలీల సంఖ్యను పెంచండి

### పెదకాపర్తి సెంటర్‌లో సర్ప్రైజ్ విజిట్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





రబీ ధాన్యం సేకరణలో భాగంగా మిల్లుల వద్ద అన్లోడింగ్ పెంచాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశించారు. అన్లోడింగ్ తోపాటు, వెహికల్ రోటేషన్, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించడం, లారీలు, హమాలీలను పెంచాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, పెద్దకాపర్తి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెదకాపర్తి కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన దాన్యం వివరాలు, హమాలీలు, ట్రక్ షీట్లు, మిల్లుల ట్యాగింగ్ చేసిన వాహనాలు,టార్పాలిన్లు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా ఇప్పటివరకు ఈ కేంద్రానికి 25 వేల క్వింటాళ్ల దాన్యం వచ్చిందని, ఇందులో 7000 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని, ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తి చేశామని, ఇంకా కొనుగోలు కేంద్రంలో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. పెదకాపర్తి కేంద్రం పెద్ద సెంటర్ అయినందున అన్ని పెద్ద సెంటర్లలో 10 నుండి 20 వరకు ఎక్స్ ట్రా లారీలు ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సివిల్ సప్లై కమిషనర్ కు వివరించారు. హమాలీల కొరత లేకుండా మిల్లర్లకు ముందే సమాచారం ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్క కొనుగోలు కేంద్రంలో 30 వరకు హమాలీలు ఉన్నారని, అదేవిధంగా మిల్లుల్లో సైతం 30 నుండి 35 వరకు హమాలీలను ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ కమిషన్ మాట్లాడుతూ ట్యాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం కావాలని, కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు డ్రయ్యర్లు, శుభ్రపరిచే విధానాలను అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగుల వివరాలను, టార్పాలిన్లను అడిగారు. అవసరమైతే ఎక్స్ట్రా టార్పాలిన్లు కొనుగోలు కేంద్రాలలో పెట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమిషనర్ వట్టిమర్తిలో ఉన్న సిద్ధార్థ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ఎంత మంది హమాలీలు ఉన్నారని ? అడగగా 35 మంది ఉన్నారని తెలిపారు. ఆన్ లోడింగ్, వెహికల్ రోటేషన్ పెంచాలని చెప్పారు.అంతేకాక సిస్టం ద్వారా ధాన్యం వివరాల అప్లోడింగ్, ట్యాబ్ ఎంట్రీ వివరాలను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేస్తున్నామని చెప్పారు. ట్యాబ్ ఎంట్రీ పెండింగ్ ఉన్న కొనుగోలు కేంద్రాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, మిల్లులలో స్థలం లేకుంటే ఇంటర్మీడియట్ గోడౌన్లకు తరలించాలని, ధాన్యం తరలింపు తో పాటు, మరిన్ని వాహనాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ శాఖ డిప్యూటీ కమిషనర్ వాణిని సివిల్ సప్లైస్ కమీషనర్ ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ జీఎం నాగేశ్వర రావు, ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ వాణి, పౌరసరఫరాల శాఖ వెంకటేశం డిఎం. రాంపతి నాయక్, డిసీఓ పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ ఎడి ఛాయాదేవి, చిట్యాల తహసిల్దార్ విజయ్, తదితరులు ఉన్నారు.

## రైతన్నను ఆదుకోండి

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్



**అక్షరకలం నల్లగొండ**

జిల్లాలోని ఐకెపి, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న మోసాలను అరికట్టి, మిల్లర్ల దోపిడీ నుండి రైతులను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు రైతు సంఘం నాయకులు మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏవో మోతిలాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల ప్రకారం 40 కేజీల బస్తాకు 600 గ్రాముల గోనె సంచి బరువు కలపాల్సి ఉండగా, బలవంతంగా 42 కేజీల తూకం వేస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు మిల్లుల వద్ద తాలు పేరుతో క్వింటాల్‌కు 8 నుండి 10 కేజీల వరకు తరుగు తీస్తూ మిల్లర్లు నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, లారీల కొరతను సాకుగా చూపి ఒక్కో బస్తాకు మూడు రూపాయలు ఇస్తేనే లారీలు పంపుతామని యజమానులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కేంద్రాల్లో కనీస సౌకర్యాల కరువు జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు లేక రైతులు, హమాలీలు వడదెబ్బకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల ముప్పు పొంచి ఉన్నా, ధాన్యం తడవకుండా కాపాడేందుకు అవసరమైన తార్పాలిన్లు, పట్టాలు అందుబాటులో లేవని విమర్శించారు. హాకా, మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో అధికార పార్టీ కార్యకర్తల జోక్యం పెరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మే 20 లోపు కొనుగోళ్లు పూర్తి చేయాలి. వానాకాలం సాగు పనులు ప్రారంభమవుతున్న రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రైతు సంఘం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మహిళా రైతు రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, జిల్లా నాయకులు నన్నూరి వెంకటరమణారెడ్డి, నల్పరాజు సైదులు, సాగర్ల మల్లేష్, ఆరూరి శ్రీనివాస్, ఊర్మిళ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వేగమే "లక్ష్యం"

### ధాన్యం సేకరణలో వేగం పెంచండి

### కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

### కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, ఓ అర్ ఎస్ ప్యాకెట్లు తప్పనిసరి

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



నల్గొండ జిల్లాలో రానున్న 15 రోజులు యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర చెప్పారు. మంగళవారం ఆయన జిల్లాలోని చిట్యాల మండలం, పెదకాపర్తి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇదే మండలం వట్టిమర్తిలో రైస్ మిల్లును తనిఖీ చేశారు. అనంతరం ఆయన సూర్యాపేట జిల్లా వెళుతూ మార్గమధ్యంలో నల్గొండ జిల్లా పరిధిలోని కామినేని ఆస్పత్రి సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్, ధాన్యం కొనుగోలు ఏజెన్సీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నల్గొండ జిల్లాలో అధికారులు, సిబ్బంది ధాన్యం సేకరణ బాగా చేస్తున్నారని, అయితే ఇంకా వేగం పెంచాలని ,ధాన్యం సేకరణ తక్కువగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో అలాగే పెండింగ్ ఉన్నచోట ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ను వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని, ధాన్యం అమ్మిన రైతులకు జాప్యం లేకుండా చెల్లింపులు చేయాలని, తూకం, ట్రాన్స్పోర్ట్, హమాలి, మిల్లుల వద్ద ఆన్ లోడింగ్ వేగంగా జరిగేలా చూడాలన్నారు. జిల్లా యంత్రాంగంధాన్యం సేకరణలో సమస్యలను గుర్తించి పరిష్కరించడంతోపాటు, సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వడదెబ్బకు గురికాకుండా, టెంట్లు, తాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వాహనాల కేటాయింపును ఎప్పటికప్పుడు ట్రాన్స్పోర్ట్ అధికారులతో సమీక్షిస్తూ ప్రతిరోజు వాహనాలను అవసరమున్న చోటుకు తరలించేలా చూడాలన్నారు. అదనపు వాహనాలను సిద్ధంగా ఉంచుకొని ఎక్కడ అవసరముంటే అక్కడకు పంపించాలని చెప్పారు. హమాలీల కొరతను అధిగమించేందుకు అవసరమైతే దగ్గర ప్రాంతాల నుండి తెప్పించాలని ఆయన సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి ధాన్యం సేకరణ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన టార్పాలిన్లు సమకూర్చిందని, అంతేకాకుండా మిల్లర్ల చార్జీలు కూడా చెల్లించడం జరిగిందని, బాయిల్డ్ రైస్ టార్గెట్ అడ్వాన్స్ గా ఇచ్చామని ఆయన తెలిపారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా 11 కోట్ల కొత్త గన్ని బ్యాగులు తీసుకురావడం జరిగిందని చెప్పారు. అందువల్ల మిల్లర్లు ధాన్యం సేకరణలో పూర్తి సహకారం అందించాలని మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని కోరారు.రానున్న రెండు వారాలు యుద్ధ ప్రాతిపదికన పని చేసి ధాన్యం కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత దాన్యం సేకరణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లాలో రబీ ధాన్యం సేకరణ వివరాలను కమిషనర్ కు తెలియజేస్తూ నల్గొండ జిల్లాలో రబీ దాన్యం సేకరణకై 457 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని , కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 800 లారీలను మిల్లులకు కేటాయించడం జరిగిందని, మిల్లుల వద్ద ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకునేందుకు లారీలతో పాటు,అవసరమైనంత మంది హమాలీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాన్యం సేకరణ పై ప్రతిరోజు టెలీ, వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమీక్షించడమే కాకుండా, మిల్లర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, ట్రాన్స్పోర్ట్ , సహకార, మార్కెటింగ్, రెవెన్యూ, ఇతర అధికారులు నల్గొండ జిల్లాలో దాన్యం సేకరణ కు తీసుకుంటున్న చర్యలపై వివరించారు.


# ఆత్మరక్షణకు 'కరాటే' కవచం

### చందూరులో వేసవి శిక్షణ షురూ!

### విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపడమే లక్ష్యం: మాస్టర్ కారింగు రవీందర్

### 30 ఏళ్ల అనుభవజ్ఞుడి ఆధ్వర్యంలో 'షోటోకాన్' శిక్షణ





**అక్షరకలం, చందూరు**



చందూరు మున్సిపాలిటీ కేంద్రంలో వేసవి సెలవులను పురస్కరించుకుని విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కరాటే శిక్షణా తరగతులు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి, జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా (షోటోకాన్) గుర్తింపు పొందిన పద్ధతులలో ఈ శిక్షణ సాగుతుండటం విశేషం. ఈ సందర్భంగా సుమారు 30 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన కరాటే మాస్టర్ కారింగు రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా బాలబాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని, ఆపద సమయాల్లో తమను తాము కాపాడుకోవడానికి కరాటే ఒక అస్త్రంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. కేవలం శారీరక దృఢత్వమే కాకుండా క్రమశిక్షణ, ఏకాగ్రత మరియు మానసిక ఉల్లాసానికి ఈ క్రీడ ఎంతో దోహదపడుతుందని, సెలవుల్లో సెల్ ఫోన్లకు అలవాటు పడకుండా విద్యార్థులు ఇలాంటి యుద్ధ విద్యలను నేర్చుకొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 30 ఏళ్లుగా ఈ రంగంలో నిష్ణాతులైన రవీందర్ మాస్టర్ పర్యవేక్షణలో సాగుతున్న ఈ శిక్షణను పట్టణంలోని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను శారీరక శ్రమతో కూడిన ఈ క్రీడల్లో ప్రోత్సహించాలని ఆయన కోరారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్,మంచినీటి పంపిణీ

**జనగాం సర్పంచ్ లోడె రఘు**



**అక్షర కలం,(చౌటుప్పల్):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగం గ్రామంలో తీవ్రమైన ఎండల దృష్ట్యా ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు జనగాం గ్రామ సర్పంచ్ లోడే రఘు గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని ఉపాధి హామీ పని ప్రదేశం వద్దకు వెళ్లి కూలీలకు స్వయంగా మంచినీటి ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎండలు మండుతున్న వేళ ఉపాధి కూలీలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని,పని సమయంలో విరామం తీసుకుంటూ తగినన్ని నీళ్లు తాగాలని సూచించారు.కూలీల సంక్షేమం కోసం గ్రామ పంచాయతీ తరపున ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ కొర్ర కిషన్,ఫిల్డ్ అసిస్టెంట్ అనురాధ,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోలెపల్లి బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, గొందిగాళ్ల యాదయ్య,గడ్డం రాజు,గడ్డం అంజయ్య,కూలీలు, తదితరులు,పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన ఇ.ఎల్.వి భాస్కర్



**అక్షర కలం,(చౌటుప్పల్):**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామానికి చెందిన బందెల కిష్టయ్య కుమార్తె శిల్ప వివాహం సందర్భంగా వారి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించగా ఇ.ఎల్.వి భాస్కర్ వెంటనే స్పందించి రూ.20,000 లను ఆర్థిక సహాయంగా అందించారు.అదేవిధంగా,చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పోలె సైదులు కుమార్తె శ్రీదేవి వివాహం సందర్భంగా రూ.10,000 రూపాయలు,ఇరిగి సత్తయ్య కుమార్తె పూజ వివాహం సందర్భంగా మరో రూ.10,000 రూపాయలు సహాయంగా అందించి,ఆ కుటుంబాలకు భాస్కర్ అండగా నిలిచారు.

# సురక్షిత ఆహారమే లక్ష్యం

**---భువనగిరిలో 'సర్వ్ సేఫ్ ఫుడ్' శిక్షణ ప్రారంభం**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

భువనగిరి పట్టణంలోని వీధి వ్యాపారులు, పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులు, వినియోగదారులకు, మరియు విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రధాన లక్ష్యంగా 'సర్వ్ సేఫ్ ఫుడ్' శిక్షణ కార్యక్రమం మంగళవారం భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రారంభమైంది. నాస్వి , నెస్లే



ఇండియా మరియు ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి, వైస్ చైర్‌పర్సన్ మంజుల, జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆహార తయారీలో వ్యక్తిగత పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, శాస్త్రీయమైన నాణ్యతా ప్రమాణాలు పాటించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆహార భద్రతా నియమిత అధికారి (ఐవంఙస్త్రఘ్వస ాటటఋఎవతీ) పి. స్వాతి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆనంద్ ఎన్. రావు మరియు జిల్లా ఆహార భద్రతాధికారి (ఇన్‌చార్జ్) ఎన్. శివ శంకర్ రెడ్డి పాల్గొని ఆహార భద్రత చట్టాలు, నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట గదుల పరిశుభ్రత మరియు సురక్షితమైన పంపిణీ పద్ధతులపై వారు వ్యాపారులకు దిశానిర్దేశం చేశారు. మొత్తం మూడు రోజుల పాటు సాగే ఈ బృహత్తర శిక్షణ కార్యక్రమంలో ప్రతిరోజూ 100 మంది చొప్పున మొత్తం 300 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు. మొదటి రోజు జరిగిన సెషన్‌లో 100 మంది వీధి వ్యాపారులు మరియు ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ?ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులుగా రాజ్‌కుమార్ పాల్గొని, వ్యక్తిగత పరిశుభ్రత ఆహార భద్రత అంశాలపై లోతైన అవగాహన కల్పించారు.

# ఊపిరాడక జనం విలవిల..!

## త్వరలో సమస్య పరిష్కరిస్తామన్న మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెం గ్రామం ప్రస్తుతం కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతోంది. ఒకవైపు మున్సిపల్ డంపింగ్ యార్డ్, మరోవైపు ఐడియల్ కంపెనీ వెదజల్లుతున్న కాలుష్యంతో స్థానిక ప్రజల జీవనం దుర్భరంగా మారింది. అందులో ప్రధానంగా చాలా సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయి.




**డంపింగ్ యార్డ్ సెగ..**

గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న శివనేనిగూడెం, మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత పట్టణంలోని చెత్త అంతా ఇక్కడే కుప్పలుగా పోస్తున్నారు. ఈ వ్యర్థాల వల్ల వేసవికాలంలో తరచుగా అగ్ని ప్రమాదాలకు గురి అవుతుంది. దీనివల్ల వచ్చే దట్టమైన పొగతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలంగా డంపింగ్ యార్డ్లు అగ్ని ప్రమాదాలు జరగడంతో మున్సిపల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది ద్వారా తాత్కాలికంగా మంటలు అర్పినప్పటికీ గత కొన్ని రోజులుగా డంపింగ్ యార్డ్ నుంచి దట్టమైన పొగ రావడం



ప్రధాన సమస్యగా మారింది.

**కలుషిత జలాలు - విష వాయువులు...**

శివనేనిగూడెం చుట్టుపక్కల రసాయనిక కంపెనీ నుండి వెలువడే రసాయనిక వ్యర్థాల, రసాయన వాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమవుతున్నాయి. దీనివల్ల స్థానికులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు.

**భూములు అమ్ముకుంటున్న రైతులు...**

జల కాలుష్యం ఎక్కువ కావడంతో పంటలు పండక తమ భూములను అదే కంపెనీకి అమ్ముకుంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కనీసం పశువులను మేపటానికి కూడా స్థలం లేకుండా గాలి, నీరు కలుషితం అవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

**ఎన్ని ఫిర్యాదులు చేసిన శూన్యం...**

గతంలో డంపింగ్ యార్డ్ సమస్యపై స్థానిక శాసనసభ్యులకు, జిల్లా కలెక్టర్ కి, స్థానిక ఎమ్మార్వో కు, పలు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు వాపోతున్నారు. తాత్కాలికంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కొత్త పాలకవర్గంపైనే ఆశలు..**

గత పాలకవర్గాల హయాంలో పలుమార్లు గ్రామస్తులు తీవ్ర ఆందోళనలు చేపట్టినప్పటికీ, కేవలం హామీలకే పరిమితమయ్యారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొలువుదీరిన నూతన పాలకవర్గం అయినా తమ సమస్యపై స్పందిస్తుందని ఎన్నో ఆశలతో ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**ప్రజల డిమాండ్**

తక్షణమే ఈ డంపింగ్ యార్డ్‌ను ఇక్కడి నుండి తరలించాలి. కాలుష్య నియంత్రణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, రసాయనిక కంపెనీపై చర్యలు తీసుకోవాలి అని మా గ్రామాన్ని కాలుష్య కోరల నుండి కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. ?తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వెంటనే శివనేనిగూడెం వాసుల ఆరోగ్యాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



శివనేనిగూడెం డంపింగ్ యార్డ్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలో డంపింగ్ యార్డు ను రీసైకిల్ చేయడమా లేకపోతే డంపింగ్ యార్డ్ ని అక్కడి నుండి తొలగించడమా అనేదానిపై ఏది వీలైతే అది త్వరలో సమస్య పరిష్కారం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతాం

**చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా**



డంపింగ్ యార్డ్ మరియు రసాయనిక పరిశ్రమ నుండి శివనేనిగూడేమ్ నుండి వెంటనే తొలగించాలి. డంపింగ్ యార్డ్ ద్వారా వచ్చే సమస్యల నుంచి ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించి తక్షణమే శివనేనిగూడెం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుకుంటున్నాం.

**బిజెపి నాయకులు గుండాల నరేష్**

# ఇళ్ల ప్రారంభానికి సర్వం సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన

## విద్యుత్, నీటి సరఫరాలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టీకరణ






**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

మిర్యాలగూడ పట్టణం గుమస్తాల కాలనీలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం ఆయన గుమస్తాల కాలనీలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీకి వచ్చే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చెత్తా, చెదారం, చెట్ల తొలగింపు తో పాటు, రోడ్డును డోజర్ తో గుంతలు పూడ్చి సమాంతరం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలోని డ్రైన్లు త్రీఫేజ్ పవర్, ప్రతి ఇంటికి ఎర్తింగ్, కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసేలా చూడాలని ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. ప్రతి ఇంటిపై వాటర్ ట్యాంకులకు నీటిని ఎక్కించి నీటి సరఫరాను పరిశీలించాలని, అలాగే ప్రతి ఇంట్లో వైరింగ్ తో పాటు, ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.అన్ని పనులు వేగంగా పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. బుధవారంలోగా వాటర్ ట్యాంకులను నీటితో నింపడం ,ప్రతి ఇంటికి నీటి సరఫరాను తనిఖీ చేయడం పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రతి ఇంట్లో టాప్ కనెక్షన్ తో పాటు, బల్బులు, ఇతర సౌకర్యాలు చూడాలన్నారు. ఎక్కడా ఓపెన్ డ్రైనేజీ ఉండడం, పైపులు పగిలిపోవడం లేదా భవిష్యత్తులో సమస్యలు వచ్చేలా ఉండకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ ప్రారంభానికి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లన్నీ చూడాలని, అలాగే ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే సభా వేదిక, ఇతర ఏర్పాట్లను కూడా చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ ఇన్చార్జ్ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, మున్సిపల్, ఇతర అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉద్యాన పంటలతోనే రైతుకు సిరి

## లాభసాటి సాగుపై ఉద్యాన అధికారి అనంత రెడ్డి దిశానిర్దేశం

## ఆధునిక సాగుతో ఐదింతల ఆదాయం

## దర్వేశపురంలో రైతు వారోత్సవాలు

## ఉద్యాన పంటలపై రైతులకు ప్రత్యేక అవగాహన

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక - రైతు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం దర్వేశపురంలోని వేద-2 ఫంక్షన్ హాల్‌లో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నియోజకవర్గ ఉద్యాన అధికారి పిన్నపురెడ్డి అనంత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు సాగు మెళకువలు, ప్రభుత్వ పథకాలపై దిశానిర్దేశం చేశారు. సంప్రదాయ పంటల కంటే ఆయిల్ పామ్, వెదురు (బాంబు) సాగు ద్వారా సుదీర్ఘ కాలం పాటు స్థిరమైన ఆదాయం పొందవచ్చని వివరించారు. వ్యవసాయంలో శ్రమను తగ్గించేందుకు వివిధ రకాల యంత్ర పరికరాలు, ఆధునిక పిచికారీ సాధనాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. వీటిపై లభించే ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ విస్తీర్ణంలో పట్టుపురుగుల పెంపకం, పందిరి కూరగాయల సాగు ద్వారా రోజువారీ ఆదాయాన్ని ఎలా గడించవచ్చో వివరించారు. పర్యావరణహితంగా, ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో సాగు చేస్తూ, రసాయనాల వినియోగం తగ్గించి నాణ్యమైన దిగుబడి సాధించాలని సూచించారు.?కేవలం వరి, పత్తి వంటి పంటలకే పరిమితం కాకుండా, మార్కెట్ డిమాండ్ ఉన్న వాణిజ్య ఉద్యాన పంటల వైపు రైతులు దృష్టి సారించాలి. ఆధునిక సాంకేతికతను జోడించి సమీకృత వ్యవసాయం చేయడం ద్వారా పెట్టుబడి తగ్గి, ఐదు రెట్ల ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, తిప్పర్తి పిఏసిఎస్ డైరెక్టర్ పాశం రామ్ రెడ్డి, ధర్వేశిపురం సర్పంచ్ రాయల్ శేఖర్, డి ఎ వో శ్రవణ్ కుమార్, ఏవోలు శ్రీనివాస్, అమరేందర్ గౌడ్, ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ (డిఎం) వెంకటేష్, కోరమండల్ అసిస్టెంట్ మేనేజర్ సునీల్, హెచ్ఈ ఓ లు, ఏఈవోలు, ఆయిల్ ఫామ్, డ్రిప్ స్టాఫ్, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడానికి ఉద్యానశాఖ అందిస్తున్న పథకాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మూడు రాష్ట్రాలలో బిజెపి ప్రభంజనంతో విజయోత్సవ సంబరాలు

**అక్షరకలం, చండూరు**



దేశంలోని ఐదు రాష్ట్రాలలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి మూడు రాష్ట్రాలలో స్పష్టమైన మెజారిటీతో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టించడంతో బిజెపి చండూరు మండల మున్సిపల్ పార్టీ నాయకులు మెయిన్ సెంటర్ లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మోదీ జీ, అమిత్ షా ల నాయకత్వంలో దేశమంతా కాషాయమయం అవుతుందని, రానున్న ఎన్నికల్లో మిగిలిన రాష్ట్రాలతో పాటుగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి ని ఆదరించి ఓట్లేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యంగా బిజెపి విజయాలను నమోదు చేస్తుందని, తెలంగాణ లో అధికారమే లక్ష్యంగా బిజెపి దేశనాయకత్వం అడుగులేయబోతుందని, ఈ విజయసంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, ఏనుగు వెంకట్ రెడ్డి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, కాసాల వెంకట్ రెడ్డి, పేర్ల గణేష్, పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, భూతరాజు స్వామి, సీనియర్ నాయకులు చిలుకూరి అశోక్, తిరందాసు శ్రీను, కోమటి ఓంకారం, ఆంజనేయులు, మన్నెం ప్రవీణ్, మాదగోని నాగార్జున, తడకమళ్ళ శ్రీధర్, చెనగాని శేఖర్, తోకల రవీందర్, పులకరం నాగరాజు, నరాల ఆంజనేయులు, చెనగాని వినోద్, కర్నాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు "రిఫ్రెషర్" శిక్షణ తప్పనిసరి

**రవాణా శాఖ సంచలన నిర్ణయం!**

**గడువులోగా శిక్షణ తీసుకోకుంటే వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు**

**నల్గొండ డిప్యూటీ కమిషనర్ వాణి హెచ్చరిక**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, ముఖ్యంగా మానవ తప్పిదం ప్రధాన కారణంగా గుర్తించబడిన నేపథ్యంలో, రోడ్డు భద్రతను బలోపేతం చేయడానికి రవాణా శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు నల్గొండ జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కొన్ని వర్గాలకు చెందిన డ్రైవర్లకు తప్పనిసరిగా 3 రోజుల రిఫ్రెషర్ శిక్షణను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయంపై జారీచేసిన ముఖ్యమైన సూచనలను ఆమె తెలియజేశారు. ఖనిజ రవాణా వాహనాల డ్రైవర్లు సర్క్యులర్ జారీ అయిన తేదీ నుంచి 6 నెలల లోపు రాజన్న సిరిసిల్లలోని డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ( ఐ టి టి ఆర్ )లో 3 రోజుల శిక్షణ పొందాలి. విద్యాసంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు 3 నెలల లోపు ఈ శిక్షణ పూర్తి చేయాలి. డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ అయిన వ్యక్తులు కూడా ఈ శిక్షణ తప్పనిసరిగా పూర్తి చేయాలి. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత మాత్రమే లైసెన్స్ పునరుద్ధరణ (రిఒకేషన్ ) పరిగణనలోకి తీసుకుంటారని పేర్కొన్నారు.

**ఖనిజ శాఖకు విధించిన బాధ్యతలు...**

ఖనిజ రవాణాలో ఉన్న డ్రైవర్ల లైసెన్స్ వివరాలు, సంప్రదింపు వివరాలను సేకరించాలి. డ్రైవర్లను వారి వాహనాలతో మ్యాపింగ్ చేసి రవాణా శాఖకు అందించాలి. నిర్ణీత గడువులో అందరు డ్రైవర్లు శిక్షణ పూర్తి చేసేలా చూడాలి.

**అమలు చేయకపోతే చర్యలే....**

శిక్షణ పూర్తి చేయని డ్రైవర్ల ద్వారా నడపబడుతున్న వాహనాల డీ-రిజిస్ట్రేషన్ చర్యలు చేపట్టబడతాయని హెచ్చరించారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వచ్చాయని, జిల్లా అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని, పర్యవేక్షణ, కఠిన అమలు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు.

# గిరిజన బాల/బాలికలకు బెస్ట్ ఆవేలబుల్ పాఠశాలలో ప్రవేశము కొరకు ఆహ్వానం

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

2026-27 విద్యా సంవత్సరమునకు గిరిజన బాలబాలికలకు బెస్ట్ ఆవేలబుల్ స్కూల్ లో ప్రవేశించుటకు గాను (9) సీట్లు ప్రభుత్వము నుండి కేటాయించబడ్డాయని, అందులో 3వ తరగతిలో బాల/బాలికలకు (5)సీట్లు, 5వ తరగతిలో బాల/బాలికలకు (3)సీట్లు మరియు 8వ తరగతిలో బాలురకు (1)సీటు కేటాయించడం జరిగిందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత దరఖాస్తు ఫారం ల కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయములో పొంది పూర్తి చేసిన దరఖాస్తులను చివరి తేదీ: 07.05.2026 సా: 5.00 గం.ల లోగా కార్యాలయంలో సమర్పించి రశీదు పొందాలని తెలిపారు. దరఖాస్తు తో పాటు జత పరుచవలసిన ధృవీకరణ పత్రములు(1( కుల (2) ఆదాయ ధృవీకరణ పత్రము (3) వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లకు మించి వుండరాదు(4) ఆధార్ కార్డు (5) రేషన్ కార్డు (6) ప్రస్తుతము చదువుచున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్ (7) (2) లేటెస్ట్ పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, గజిటెడ్ అధికారి సంతకముతో జత పరుచాలని తెలిపారు. ఆసక్తి గల గిరిజన బాలుర /బాలికలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కొరుతున్నారు. గడువు తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. సమాచారము కొరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయమును సంప్రదించగలరు.ఫోన్ .నెం. 9985956225 / 9849704132.

# దేవరకొండ ఆర్డీవో రమణా రెడ్డి బదిలీ:

**నూతన ఆర్డీవోగా పి. పద్మప్రియ నియామకం**

**అక్షరకలం దేవరకొండ,**



దేవరకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి గా విధులు నిర్వహిస్తున్న ఎస్. రమణా రెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా దేవరకొండ ఆర్డీవోగా సేవలందిస్తున్న రమణా రెడ్డిని మిర్యాలగూడ ఆర్డీవోగా బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది రెడ్డి స్థానంలో దేవరకొండ నూతన ఆర్డీవోగా పి. పద్మప్రియ నియమితులయ్యారు. ఈమె ప్రస్తుతం హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ లో డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పద్మప్రియను దేవరకొండకు బదిలీ చేస్తూ ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.డివిజన్ పరిధిలో పాలనాపరమైన మార్పుల దృష్ట్యా ఈ బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది. నూతన ఆర్డీవోగా నియమితులైన పద్మప్రియ త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నారు. బదిలీ అయిన రమణా రెడ్డి త్వరలో మిర్యాలగూడలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి: బొడ్డుపల్లి కృష్ణ

**అక్షరకలం దేవరకొండ:**



రాష్ట్రంలో నిలిచిపోయిన రూ. 10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలలవుతున్నా బకాయిలు చెల్లించకపోవడంతో 14 లక్షల మంది విద్యార్థులు సర్టిఫికెట్లు అందక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని హితవు పలికారు. అలాగే, మెగా డీఎస్సీతో పాటు 2 లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిరుపేదలకు అండగా 'గాంధీజీ ఫౌండేషన్'

**వరుసగా 29వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ**



**అక్షరకలం, చండూరు**


ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 29వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 2024 జనవరి 1న ఈ సేవా యజ్ఞాన్ని ప్రారంభించిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు - అరుణ దంపతులు.. ప్రతి నెలా 30 మంది నిరుపేదలకు వెయ్యి రూపాయల విలువ చేసే సరుకులను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదల సేవలో కొనసాగుతామని, పేద విద్యార్థులకు తమ విద్యాసంస్థల ద్వారా తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదల ముఖంలో చిరునవ్వు చూడటమే తమ ఫౌండేషన్ ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్స్ రాధిక, రామేశ్వరి, యాదయ్య, యాదగిరి, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి, లాభదాయక పంటలపై దృష్టి సారించాలి..

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 05 (అక్షర కలం)**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎలిగేడు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారితో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం ఆయిల్ ఫామ్ రైతులకు చెక్కులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...తన చిన్ననాటి రోజుల్లో ఎలిగేడు మండలంలో కాలువ నీరు అందుబాటులో లేకపోయేదని గుర్తుచేశారు. అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ నాయకత్వంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగి కాలువల ద్వారా రైతులకు నీరు అందించబడిందన్నారు. మొదటి దశలో అప్పటి కరీంనగర్ జిల్లాలో 5.4 లక్షల ఎకరాలకు నీరు అందించగా, అందులో 1.4 లక్షల ఎకరాలు పెద్దపల్లిలోనే ఉన్నాయని తెలిపారు.2014 తర్వాత అప్పటి ప్రభుత్వం శ్రీరాంసాగర్ కాలువలను నిర్లక్ష్యం చేసి ఇతర ప్రాజెక్టులపై దృష్టి సారించడం వల్ల ఈ ప్రాంత రైతులకు నష్టం జరిగిందని విమర్శించారు. గతంలో పెసర్లు, జొన్నలు, కందులు వంటి పంటలు పండించిన రైతులు ఇప్పుడు ఎక్కువగా వరి పంటపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇది రైతులకు లాభదాయకం కాదని, పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు.రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని, భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా



వినియోగాన్ని తగ్గించాలని, పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు. మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. వచ్చే ఏడాది ఎలిగేడు మండలంలో కనీసం వెయ్యి ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ యాకన్న మరియు పలు గ్రామాల సర్పంచ్లు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలి: సూపర్‌వైజర్ చిట్టెమ్మ






**అక్షరకలం దేవరకొండ:**

ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండకుండా వివాహాలు చేయరాదని, వారిని ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులను చేయాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ డి. చిట్టెమ్మ కోరారు. మంగళవారం దేవరకొండ మండలం రత్య తండా అంగన్‌వాడీ కేంద్రంలో 'బేటీ బచావో-బేటీ పడావో', 'స్నేహ' కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా హక్కులు, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్‌లైన్, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్యం వైపు సాగాలని సూచించారు. అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వద్య గోమి, ఉప సర్పంచ్ సునీత, పంచాయతీ సెక్రెటరీ మూర్తి, గణేష్, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, బుల్లి, కిషోర బాలికలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చండూరులో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి -కాసాల వెంకట్ రెడ్డి

**అక్షరకలం, చండూరు**



చండూరు మున్సిపాలిటీ కేంద్రంగా తక్షణమే అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చండూరుతో పాటు మునుగోడు, గట్టుప్పల, మర్రిగూడ, నాంపల్లి వంటి పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు నల్గొండ లేదా దేవరకొండ వంటి సుదూర ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్లు రావాల్సి ఉంటుందని, అవి సంఘటనా స్థలానికి చేరుకునే లోపే జరగాల్సిన నష్టం జరిగి ఆస్తిపాస్తులన్నీ కాలి బూడిదవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య ప్రజలకు తీరని నష్టం వాటిల్లుతోందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి స్థానికంగా అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అనుమతులు లేకుండా ఎర్రమట్టి తరలించిన ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు ;



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 05)**

ధన్వాడ మండలం మందిపల్లి గ్రామ సమీపంలోని గుట్ట నుంచి అనుమతులు తీసుకోకుండా ఎర్రమట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ, ట్రాక్టర్లను నిలిపి వివరాలు సేకరించగా, డ్రైవర్లు అక్రమంగా మట్టి తరలిస్తున్నట్టు తేలడంతో వాటిని స్థానిక ఠాణాకు తరలించి విచారణ చేపట్టారని, కేసు నమోదు చేశారని తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ తరలికలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజాపాలన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం ;

- పేదోడి కలను సాకారం చేస్తున్న రేవంతన్న సర్కార్

- మంత్రివర్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో...



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 05)**

మక్తల్ నియోజకవర్గం: నర్వ మండలంలోని కుమార్‌లింగంపల్లి గ్రామంలో ఎ. ఉమావతి గారి నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రిబ్బన్ కటింగ్ చేసి, ఇంటి చావడి అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఎంపీ ఓ రాఘవేందర్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కవిత, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నాగన్న గారి షామిలి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగన్న గారి వివేకవర్ధన్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి బీసం రవి కుమార్, మండల నాయకులు బీసం రామకృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్ల శ్రీశైలం, మెకానిక్ రాజేష్, తిమ్మరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.రేవంతన్న సర్కార్ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించి, ప్రజాపాలనను స్పష్టం చేస్తోందని నాయకులు అభినందించారు.

# పారదర్శకంగాఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక

**మందమర్రి, మే 05 అక్షర కలం:**



పారదర్శకంగాఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. మంగళవారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన లక్ష్యాల మేరకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ల మేనేజర్లు, ఎస్సీ కార్పొరేషన్ తరుపున నియమించబడిన అధికారులు హాజరయ్యారు. మొత్తం119 మంది లబ్ధిదారులకు గాను, 87 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

# రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 05:**

కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మిట్టపల్లిలో గల శ్రీరామ రైస్ మిల్, శివరామకృష్ణ రైస్ మిల్, గుల్లకోటలో గల శ్రీరామచంద్ర రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి రైస్ మిల్లుల నిర్వహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జన్నారం మండలంలోని పొన్కల్, రెండ్లగూడ, మొర్రిగూడ, దండేపల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు నిబంధనల ప్రకారం తాలు, తప్పు, తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఎఫ్ఏ క్యూ నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస వసతి సౌకర్యాలు త్రాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని తెలిపారు.



# వరి కొనుగోలు కేంద్రల దగ్గర సరిపడా కాంటల్ నిర్వహించాలని ; - రైతులకు నాణ్యతతో కూడుకున్న గోనెసంచులు ఇవ్వాలి సిపిఎం డిమాండ్;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 05)**

వరి కొనుగోలు కేంద్రాలకు నాణ్యత కలిగిన గోనె సంచులు లేకపోవడం వలన రైతులు అనేక అవస్థలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలను తమ గుప్పిట్లో ఉంచుకొని రైతును నిలువు దోపిడీ చేస్తున్నారని సిపిఎం నారాయణపేట జిల్లా నాయకులు కే. కాశప్ప, జి. దస్తప్ప, నరహరి మండల



నాయకులు జి మల్లేష్ విమర్శించారు . మంగళవారం రోజు నారాయణపేట మండలం అప్పక్ పల్లి మరియు అప్పిరెడ్డి పల్లి గ్రామల దగ్గరకు వరి కొనుగోలు కేంద్రమును సందర్శించి పరిశీలించారు. రైతులతో నిర్వాహకులతో మాట్లాడారు ఈ సందర్భంగా రైతులు పడుతున్న బాధలను సిపిఎం దృష్టికి



తీసుకువచ్చారని తెలిపారు. 40 కేజీల బస్తా నుంచి మూడు నుండి నాలుగు కిలోల తరుగు తీస్తున్నారని అన్నారు.కొనుగోలు కేంద్రం కు దాన్యం తెచ్చిన రైతు వారం రోజులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి అని అన్నారు. నిబంధనల ప్రకారం ఖాళీ బస్తా బరువుకు 600 గ్రాములు తరుగు తీయాల్సిన నిర్వాహకులు కొనుగోలు కేంద్రం వద్ద కిలో నర ,రైస్ మిల్ తమ దగ్గర తూకం చేస్తూ మరో కీలో నర 100 బస్తాలకు మరో 40 కేజీల బస్తాలు అదనంగా తీసుకుంటున్నారని మొత్తం మూడు కిలోల చొప్పున ధాన్యమును తీసుకుంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న నిర్వాకులతో రైస్ మిల్ యజమానులు కుమ్మకై రైతులను నిలువు దోపిడీ చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గత సంవత్సరంలో లేవీ బకాయి పడ్డ రైస్ మిల్లు యజమానులపై నేటికీ చర్య తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కదలాలని అరుగాలం కష్టపడ్డ రైతు దగపడకుండా చూడాలని కోరారు. తూకం అయిన తర్వాత కూడా మూడు నాలుగు రోజులు లారీలు లేక అక్కడే ఉంచడం జరుగుతుంది. అనుకోని పరిస్థితులలో వర్షాలు పడితే రైతులు చాలా నష్టపోతారు అదేవిధంగా లారీలకు ఎక్కించడానికి అమాలి ఒక్క బస్తకు 13 రూపాయలు రైతుల దగ్గర వసూలు చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల దగ్గర కంట రిపేర్ అయితే వాటికి రైతులు డబ్బులు భరించి బాగా చేసుకుంటున్నారు కొనుగోలు కేంద్రాల దగ్గర వడ్లు ఆరబెట్టుకోవడానికి స్థలం లేక రహదారి రోడ్డు పైన ఆరపెట్టుకుంటున్నారు అక్కడ ఏదైనా ఎదురు, ఎదురుగావెహికిల్ వస్తే వెళ్లడానికి కూడా దారి లేని పరిస్థితి ఉంది తక్షణమే ప్రభుత్వం వీటన్నిటి పైన ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం కల్పించే విధంగా ఉండాలని కోరడం జరిగింది. లేని యెడల సిపిఎం ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.

# శాస్త్రీయ వ్యవసాయ సాగుతో అధిక దిగుబడి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 05:**

వ్యవసాయ సాగులో శాస్త్రీయ విధానాలు అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో రైతు వారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉద్యాన పంటల, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మండల తహశీల్దార్ మల్లికార్జున్, చెన్నూరు మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి హాజరై, చెన్నూరు నియోజకవర్గ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,



రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వ్యవసాయ సాగులో శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంట సాగు చేయడం కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి వ్యాపార, వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని, ఒకే రకమైన పంట సాగు చేయడం ద్వారా భూసారం తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో రా రైస్ కు డిమాండ్ ఉందని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో రైతులు సన్న రకం వడ్ల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని, తక్కువ సాగునీటిని వినియోగించి అధిక దిగుబడి పొందే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి పంట మార్పిడి, సాగు విధానం, పంటల రకాలు ఇతర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ, పంట సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని తెలిపారు. పంట సాగు సమయంలో అవసరం మేరకు మాత్రమే యూరియా, డిఎపి వినియోగించాలని, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు అందుబాటులో ఉంటారని, పంట సాగులో ఏమైనా అవసరమున్నట్లయితే అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన కిట్లను అందజేశారు. అంతకుముందు చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహంను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని సోమనపల్లిలో తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 05:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం పొలంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు



ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థులు సేవాభావంతో ముందుకు సాగాలి.

## జిల్లా ప్రతిష్టను నిలబెట్టేలా విద్యార్థులు పనిచేయాలి.

## ఘనంగా నర్సింగ్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం.

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే.

**అక్షర కలం జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి**

నాలుగేళ్ల పాటు చదివి బీఎస్సీ నర్సింగ్ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాలు సాధించాక సేవాభావం, సహానుభూతి, మానవత్వంతో కూడిన సేవలను రోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని అనంత ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఈ నెల 12న ప్రపంచంలో మొదటి నర్స్ ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పరిష్కరించుకొని నిర్వహించే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు




లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి బ్యాచ్‌గా నర్సింగ్ విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని వెళ్లడం సంతోషంగా ఉందని, వారందరూ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాలలో మొత్తం 87 మంది విద్యార్థులు నర్సులుగా కోర్సు పూర్తి చేస్తున్నందున ఈ సందర్భంగా కలెక్టర్ సహకరించిన వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను అభినందిస్తూ వారి కృషిని ప్రశంసించారు. ఆసుపత్రుల్లోనే కాక దీర్ఘకాలికంగా వివిధ వ్యాధులతో బాధపడే వారికి, వయోవృద్ధులకు, చిన్నారులకు వారి ఇండ్ల వద్ద కూడా సేవలందించేందుకు నర్సులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుని రోగుల మానసిక పరిస్థితులకు అనుగుణంగా సేవలు అందిస్తే మంచి పేరు తెచ్చుకోవచ్చన్నారు. ప్రస్తుతంఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఆరోగ్య సేవల్లో నర్సింగ్ పాత్రకు ఎలాంటి లోటు ఉండదని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ వృత్తికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన సముదాయాన్ని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. కేరళ రాష్ట్ర నర్సులను మరిపించేలా జోగులాంబ గద్వాల జిల్లాలో నర్సింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ సేవలందించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నర్సింగ్ కోర్స్ ను పూర్తిచేసిన విద్యార్థులకు ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు ఇవ్వాలని సంబంధిత యాజమాన్యాలను తాను కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాక ఎక్కడ ఉద్యోగాలు వచ్చిన చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా పేరు నిలబెట్టేలా ఇక్కడ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు తమ సేవలందించాలన్నారు. చదువు నేర్పిన గురువులకు, తమ తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నాలుగేళ్ల పాటు విజయవంతంగా నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, వారు ఎక్కడ ఉద్యోగాలు చేసిన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఏవో శ్రీధర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సెప్టిక్ షాక్‌తో కిడ్నీ సమస్య -- యశోద వైద్యుల అత్యాధునిక చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడిన రోగి.



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: సెప్టిక్ షాక్‌తో మల్టీ ఆర్గన్ డిస్‌ఫంక్షన్, ఆక్యూట్ కిడ్నీ ఇంజరీతో బాధపడుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన 51 ఏళ్ల మహిళకు యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్‌లో విజయవంతంగా చికిత్స అందించారు. కమ్యూనిటీ–అక్వైర్డ్ న్యూమోనియా (జాూా) కారణంగా పరిస్థితి విషమించి, శ్వాస ఇబ్బంది, కాళ్ల వాపు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో రోగి అత్యవసరంగా ఆసుపత్రిలో చేరారు. డా. చెతన్ వీరమనేని నేతృత్వంలోని నెఫ్రాలజీ, పుల్మనాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయంతో రోగికి సమగ్ర చికిత్స అందించారు. అధునాతన డయాలిసిస్ విధానాలు అయిన జ==ు (ాఇఅతీఱం ఫిల్టర్‌తో) మరియు అనంతరం ూాజుణ సెషన్లు నిర్వహించి, శరీరంలో చేరిన విషతుల్యాలను తొలగించారు. న్యూమోనియా మరియు ప్లూరల్ ఎఫ్యూషన్‌కు ప్రత్యేక యాంటీబయోటిక్స్, శ్వాస సహాయక చికిత్స అందించగా, హృదయ పనితీరును స్థిరపరచడానికి అవసరమైన చికిత్సలు కూడా చేశారు. సమయానికి చేపట్టిన చికిత్స, మల్టీ–డిసిప్లినరీ వైద్య బృందం సమన్వయం, ఆధునిక సాంకేతిక సదుపాయాల వల్ల రోగి ఆరోగ్యం మెరుగై ఎటువంటి క్లిష్టతలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు. ఇలాంటి క్లిష్టమైన సెప్సిస్ కేసుల్లో త్వరితగతిన చికిత్స అందించడం ప్రాణాలను కాపాడడంలో కీలకమని వైద్యులు తెలిపారు. యశోద ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, హై–ఎండ్ డయాలిసిస్ యంత్రాలు, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల బృందం అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులకు విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర తెలిపారు. సంక్లిష్ట కిడ్నీ వ్యాధులకు సురక్షితమైన వైద్యం అందించడంలో తమ ఆసుపత్రి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు.

# గువ్వలగూడెంలో నేడు మంత్రి పొంగులేటి 'ప్రజా దర్బార్'

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



నేలకొండపల్లి : పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' నేడు బుధవారం గువ్వలగూడెంలో జరగనుంది. నేలకొండపల్లి మండల పరిధిలోని గువ్వలగూడెం క్లస్టర్ గ్రామాల ప్రజల కోసం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

వేదిక : గువ్వలగూడెంలోని రామాలయం ఎదురుగా ఉన్న మైదానంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మంత్రి స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు.

హాజరుకావాల్సిన గ్రామాలు : గువ్వలగూడెం క్లస్టర్ పరిధిలోని గువ్వలగూడెం, అనాసాగరం, సదాశివపురం, ముజ్జుగూడెం, నాచేపల్లి, ఆచార్లగూడెం, అరెగూడెం, కోనాయిగూడెం, అమ్మగూడెం, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.

అధికారుల సమక్షంలో సమస్యల పరిష్కారం : ప్రధానంగా భూ సంబంధిత అంశాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, గృహ జ్యోతి పథకం వంటి వివిధ ప్రజా సమస్యలపై వచ్చే దరఖాస్తులను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండి, అర్హత ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ అవకాశాన్ని క్లస్టర్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు.

# అఖిల భారత రైతు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి...

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

అక్షర కలం/ పినపాక.

ఈ నెల 11, 12, 13 తేదీలలో ఇల్లందులో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏ ఐ యు కే ఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి రైతులను కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో కోట్లాది మంది రైతులు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అతి సంపన్న అనుకూల విధానాల కారణంగా తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకున్నారని అన్నారు. ఈ సంక్షోభానికి అత్యంత భయంకరమైన నిదర్శనం ఐదు లక్షల మందికి పైగా రైతుల ఆత్మహత్యలే అన్నారు. సగటున మనదేశంలో ప్రతిరోజు 48 మంది రైతులు ప్రాణాలు తీసుకుంటున్నారు అని అన్నారు. కార్మిక వర్గం మరియు కష్టజీవులతో సహా ప్రజలందరికీ ఆహారాన్ని అందించేవారు ఆత్మహత్యల వైపు ఎందుకు నెట్టబడుతున్నారని ప్రశ్నించారు. ఈ హృదయ విదారక పరిణామానికి కారణం 1990 నుండి వరుసగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలే కారణమన్నారు. మన వ్యవసాయాన్ని మరియు రైతాంగాన్ని రక్షించుకోవడానికి రైతు అనుకూల మరియు కార్పొరేట్ వ్యతిరేక విధానాలు చాలా ముఖ్యం అన్నారు. దీనికోసం రైతాంగం యొక్క దేశవ్యాప్త పోరాటం నేటి అవసరమన్నారు. ఈ నేపథ్యంలో బలమైన రైతాంగ ఉద్యమ నిర్మాణం కోసం అఖిల భారత ఐక్య రైతు సంఘం(ూా×ఖఖూా) జాతీయ మహాసభలను ఈనెల 11,12 ,13 తేదీలలో ఇల్లందులో జరుపుతుందని, 11వ తేదీన సాయంత్రం 5 గంటలకు భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, 12, 13 తేదీలలో ప్రతినిధుల సభ ఉంటుందని, ఈ మహాసభలకు(ూా×ఖఖూా) జాతీయ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, విమల్ త్రివేది, కృష్ణ గోగోయి, కెచ్చల. రంగారెడ్డి, డి. హెచ్. పూజార్(ూా×ఖఖూా) గౌరవ అధ్యక్షులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి. నరసయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు. రంగారావు తదితరులు హాజరవుతారని ఈ మహాసభలను విజయవంతం చేయాలని రైతాంగాన్ని కోరారు. ఈ సమావేశంలో పి. సంజీవరెడ్డి, ఎం.రామయ్య, ఎన్. సంజీవరెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, రాములు, పాల్గొన్నారు.




# కరీంనగర్ లో పీఎంజే జువెల్లరీ బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ :

హైదరాబాద్ : మే 5,( అక్షర కలం న్యూస్ ):

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేదంటే రాష్ట్రంలోని 33 జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. కరీంనగర్ లో పీఎంజే జ్యువెల్లరీ షాప్ లో ఆదివారం జరిగిన సంఘటనలు గాయపడ్డ బాధితులను కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో మంత్రి అడ్లూరి మంగళవారం పరామర్శించారు. అనంతరం కరీంనగర్ లోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడారు..కరీంనగర్ జువెల్లరీ షాప్ లో జరిగిన దొంగతనం కాల్పులఘటన దురాదృష్టకరమని మంత్రి అడ్లూరి అన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళిక ప్రకారం దొంగతనం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి వివరించారు. కరీంనగర్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకోవడానికి 15 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, నేరస్తులను పట్టుకోవడానికి ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. బాధితుల పరామర్శ పేరుతో కరీంనగర్ కు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోటికి వచ్చిన విధంగా మాట్లాడారని మంత్రి మండిపడ్డారు. అంతర్రాష్ట్ర దొంగలను రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రితో పరిచయం ఉందని కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో జరిగిన దోపిడీలు, దొంగతనాలు, హత్యలకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తాడా అని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో కేటీఆర్ అక్రమంగా సంపాదించుకొని జన్వాడాలో ఫామ్ హౌస్



నిర్మాణం చేసుకొని విలాసవంతమైన జీవితం గడుపుతున్న విషయాన్ని తెలంగాణ ప్రజలకు చూపించాలని నాటి పీసీసీ అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి గారు డ్రోన్ కెమెరా ద్వారా ఫామ్ హౌస్ చిత్రీకరణ చేస్తే నాటి ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారిపై అక్రమ కేసు బనాయించి చెంచల్ గుడా జైలుకి పంపించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అక్రమ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపిన టీఆర్ఎస్ నాయకులు నేడు అంతర్రాష్ట్ర దొంగలకు ముఖ్యమంత్రి గారికి సంబంధాలు ఉన్నాయని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జువెల్లరీ దాడి ఘటనలో గాయపడిన వారిని పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకులు రాలేదని కేటీఆర్ చేసిన ఆరోపణ లు ఎలాంటి వాస్తవం లేదని మంత్రి అన్నారు. సంఘటన జరిగిన రోజు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్ రావు తదితరులు పరామర్శించారని మంత్రి గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మంథనిలో జరిగిన జంట హత్యల ఘటనలో ఇద్దరు న్యాయవాదులు మరణిస్తే నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఎందుకు బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తి మరణ వాంగ్మూలంలో సైతం బీఆర్ఎస్ నాయకులకు తమ హత్యకు సంబంధం ఉందని చెప్పినప్పటికీ నాడు ప్రభుత్వంలో ఉన్న కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నేరెళ్ల దళితులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తే ఎందుకు నేటికీ కేటీఆర్ నోరు మెదప లేదని మంత్రి అడ్లూరి అన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది మరణిస్తే బాధితులను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు పరామర్శించలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మానుకొని కాళేశ్వరం కేసులో సీబీఐ ద్వారా కేసీఆర్ కు నోటీసులు ఇప్పించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ఫలితాలపై స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. సినీ నటుడిగా రాణించి పార్టీ ప్రారంభించిన ఎనిమిది నెలల్లోనే ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్టీ రామారావు కు సైతం ఓటమి తప్పలేదని గుర్తు చేశారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన పార్టీ బీజేపీ అని దళితులు, బీసీల రిజర్వేషన్లను ఎత్తివేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జ్యువెల్లరీ నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# సొసైటీ చైర్మన్ గా తిరిగి బాధ్యతలు చేపట్టిన కుర్రి నాగేశ్వరరావు.

అక్షర కలం/పినపాక.

సొసైటీ పాలకవర్గాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి,పాలక వర్గాల స్థానంలో ప్రత్యేక అధికారుల ను నియమించి కొన్ని రోజులు విధులు నిర్వహించిన ప్రభుత్వం సొసైటీ పాలకవర్గాలను మధ్యలో రద్దు చేయడం అనైతక చర్య అని ఈ యొక్క విషయంపై కోర్టుని ఆశ్రయించినటువంటి సొసైటీ పాలకవర్గాలు,భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఈ విషయం పై శ్రద్ధ తీసుకొని కోర్టు ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియ మించిందో వారిని రద్దు చేసి గతంలో ఉన్నటువంటి పాలక



వర్గాలనే మరల పాలించే విధంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. సందర్భంగా మంగళవారం మణుగూరు సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా ఉన్న దొడ్డ వెంకటేశ్వర్లు కుర్రి నాగేశ్వరరావు ని ఆహ్వానించి తిరిగి సొసైటీ అధ్యక్షులు గా పదవీ బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర రావు మాట్లాడుతూ,రైతులకు సేవ చేసే అవకాశం మరొకసారి ఇలా లభించినందుకు చాలా సంతోషంగా ఉన్నదని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైతులకు



మేలు చేయడం కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పదవి రావడానికి సహకరించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసన సభ్యులు,రేగా కాంతారావుకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ దొండేటి రామ్మోహన్రావు డైరెక్టర్ పిన్నమనేని మాధవి సీఈవో సునీల్ టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ వట్టం రాంబాబు కడప అప్పారావు కమ్మపాటి శ్రీను బుద్ధుల ప్రసాద్ వనమాల రాంబాబు సుతారి వెంకన్న ఆవుల శ్రీనివాస్ మరియు సిబ్బంది గుంటుపల్లి రాఘవులు ఆకిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు టీ జి ఎస్ ఆర్ టి సి యూనియన్ డిపో అధ్యక్ష కార్యదర్శులుగా క్రాంతి కుమార్, ఎల్లేశ్వరరావు ల ఏకగ్రీవ ఎన్నిక.

అక్షర కలం / ఇల్లందు.




టి జి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ ఇల్లందు డిపో మొదటి మహాసభ మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ మహసభలో ఇల్లందు టీ జి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఇల్లందు డిపో నూతన కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇల్లందు డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా క్రాంతి కుమార్ కండక్టర్ను, డిపో కార్యదర్శిగా యు.ఎల్లేశ్వరరావు కండక్టర్ ను, వైస్ ప్రెసిడెంట్ గా మోహినుద్దీన్ డ్రైవర్ ను, ట్రెజరర్ గా పద్మావతి కండక్టర్ ను, ప్రచార కార్యదర్శిగా అక్కమ్మ కండక్టర్ ను, సహాయ కార్యదర్శులుగా నూరుపాషా కండక్టర్ ను, కిరణ్ కుమార్ కండక్టర్ ను, సంపత్, ఉపేందర్ ను వైస్ ప్రెసిడెంట్గా ఎన్నుకోవడం జరిగిందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన టి జి ఎస్ ఆర్ టి సి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి. అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్ నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. అరుణకుమారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం ఆర్ సి రావు, ఖమ్మం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు బి. శ్రీనివాస్ రెడ్డి, పిల్లి రమేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్లు, డ్రైవర్లు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డీడబ్ల్యూఓ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు.....

జగిత్యాల మే 5 (అక్షర కలం)

జిల్లాలో డీడబ్ల్యూఓ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు ఉదయం సుమారు 11 గంటలకు కలెక్టరేట్ లోని డీడబ్ల్యూఓ కార్యాలయానికి చేరుకున్న అధికారులు, అక్కడి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బోనగిరి నరేష్ అధికారిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆ కేసుకు సంబంధించిన ఫైళ్లను ప్రత్యేకంగా వెరిఫై చేస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలోని పలు ముఖ్యమైన రికార్డులు, పత్రాలను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే సంక్షేమ శాఖపై అనేక ఆరోపణలు వెలువడిన పరిస్థితుల్లో తాజా ఏసీబీ తనిఖీలు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మంగళవారం రాత్రి వరకు ఈ తనిఖీలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పూర్తి వెరిఫికేషన్ తర్వాతే మరిన్ని వివరాలు తెలియనున్నాయి.....



# వందల కోట్ల సీఎం ఆర్ ఎఫ్ మింగిన దొంగ హరీశ్ రావు

అక్షర కలం సిద్దిపేట మే 05:

వందల కోట్ల సీఎం ఆర్ ఎఫ్ మింగిన దొంగ హరీశ్ రావు అని, బుస్సా పూర్ లో ఆయన దేవుడి సాక్షిగా అబద్ధాలు మాట్లాడి అబద్దాల హరీశ్ రావుగా నిరూపించుకున్నాడని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కేదారి సదాశివరెడ్డి విమర్శించారు. మంగళవారం రూరల్ మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బీరప్ప గుడికి ఎస్డీఎఫ్ నిధులు రూ. 5లక్షలు ఇచ్చానని హరీశ్ రావు పచ్చి మోసపూరిత మాటలు మాట్లాడారని ఫైర్ అయ్యారు. రూ. 5లక్షల నిధులు ఎవరికిచ్చారు, ఎప్పుడిచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారం రాగానే నాటి ఇన్ ఛార్జి మంత్రి కొండా సురేఖ దగ్గరికి వెళ్లి రూ. 5లక్షల నిధులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. రూ. 5లక్షల నిధులతో స్లాబ్ వరకు గుడిని నిర్మించామన్నారు. గుడికి నిధులు సరిపోకపోవడంతో ప్రస్తుత ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి కలిశామని, అడగగానే రూ6. 50వేల నిధులు మంజూరు చేశారని చెప్పారు. మరీ హరీశ్ రావు మంజూరు చేసిన నిధులు ఎవరు తిన్నారని ప్రశ్నించారు. నిధులను గోల్ మాల్ చేసి, పక్కదారి పట్టించడం హరీశ్ రావుకు కొత్తేం కాదన్నారు. వందల కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులను మింగిన చరిత్ర హరీశ్ రావుకు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుస్సాపూర్ హనుమాన్ ఆలయానికి రూ. 20లక్షలు మంజూరు చేసినట్టు చెప్పారని, కానీ రూ. 12 లక్షల నిధులే మంజూరయ్యాయని చెప్పారు. మరీ మిగతా రూ. 8లక్షల నిధులు ఎవరీ ఖాతాలోకి పోయాయని ప్రశ్నించారు. హనుమాన్ టెంపుల్ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నది బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. గుడి ఆవరణలోని రావి చెట్టును తొలగిస్తే గుడి నిర్మాణాన్ని స్టార్ట్ చేస్తామని చెప్పారు. హరీశ్ రావు, ఆయన చెంచాలు తన గురించి ఇష్టరీతిగా మాట్లాడుతున్నారని, వారు నాలుకలను కొండ నాలుకలను బయటకు గుంజే సమయం దగ్గరకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, కిషన్ గౌడ్, కొండల్ రెడ్డి, ఎర్రం రాములు, పర్శరాములు, మల్లేశం గౌడ్, జిల్లా మత్స్య సహకార డైరెక్టర్ సురేశ్, బత్తినీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# గీతం సైన్స్ కోర్సుల అడ్మిషన్ల కోసం మే 17న ప్రవేశ పరీక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్ యూజీ, పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం మే 17న గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్-2026, మూడో దశ)ను నిర్వహించనుంది. ఆసక్తి గల అభ్యర్థులు మే 14వ తేదీలోగా విశ్వవిద్యాలయ అధికారక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను ఆన్ లైన్లో సమర్పించవచ్చని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రెజా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. యూజీసీ గుర్తింపుతో పాటు నాక్ ఏం౦ గ్రేడ్ తో అక్రిడిటేషన్ పొందిన స్కూల్ ఆఫ్ సైన్స్ అంతర్ విభాగ విద్య, అధునాతన పరిశోధనలకు ఒక అగ్రగామి కేంద్రంగా ఆవిర్భవించిందన్నారు. ప్రపంచవ్యాప్త అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకుల మద్దతుతో, ఆవిష్కరణ, డీప్-టెక్ పరిశోధన, వ్యవస్థాపకతను ప్రోత్సహించే ఒక చైతన్యవంతమైన విద్య వాతావరణాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ అందిస్తోందని తెలిపారు. ఈ స్కూల్ యూజీ స్థాయిలో నాలుగు సంవత్సరాల నిడివి గల బీఎస్సీ కోర్సులను అందిస్తోందన్నారు. బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ లో (ఆనర్స్) కోర్సులతో పాటు, మేనేజ్ మెంట్, సోషల్ సైన్సెస్, డేటా సైన్స్, క్వాంటం కంప్యూటింగ్ లో ఫ్లెక్సిబుల్ మైనర్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు రెండు ప్రధాన వృత్తిపరమైన కోర్సులను కూడా అందజేస్తున్నామన్నారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, కాగ్నిటివ్ సిస్టమ్స్ (మూడేళ్ల కోర్సు) కంప్యూటింగ్, కాగ్నిటివ్ సైన్సెస్ ను మిళితం చేసే బహుళ విషయక కోర్సని, ఇది కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో పరిశ్రమ డిమాండ్ కు అనుగుణంగా రూపొందించినట్టు తెలిపారు. ఐదేళ్ల నిడివి గల బి-ఆప్టోమెట్రీ కోర్సును ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో అందిస్తున్నామని, బలమైన క్లినికల్ శిక్షణ, ఉపాధి అవకాశాలతో నైపుణ్యం కలిగిన నేత్ర సంరక్షణ నిపుణులను తయారు చేస్తున్నామన్నారు. ఇక, పీజీ స్థాయిలో, బయెటెక్నాలజీ, కెమిస్ట్రీ (అనలిటికల్, ఆర్గానిక్, ఫార్మాస్యూటికల్ స్పెషలైజేషన్లు), డేటా సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫిజిక్స్ (మెటీరియల్ సైన్స్)లో రెండేళ్ల ఎమ్మెస్సీ కోర్సులను అందిస్తున్నట్టు తెలిపారు. ఫెలోషిప్ మద్దతుతో కూడిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. కోర్సులు కూడా పలు విభాగాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. భవిష్యత్తు-కేంద్రీకృత పాఠ్యప్రణాళికను డాక్టర్ రెజా వివరిస్తూ, ప్రపంచ పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి డేటా సైన్స్, క్వాంటం సైన్స్ వంటి అధునాతన రంగాలను ఆయా కోర్సులలో పొందుపరిచామని తెలిపారు. విద్యార్థులు ప్రారంభ దశలోనే పరిశోధన అనుభవాన్ని, రెండో ఏడాది నుంచే ఇంటర్న్ షిప్, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులతో ముఖాముఖితో ప్రయోజనం పొందుతారన్నారు. ఐఐటీ, సీఎస్ఐఆర్, బాబా అణు పరిశోధనా సంస్థ, డీఆర్డీవో వంటి ప్రముఖ సంస్థలతో పాటు డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్ వంటి పారిశ్రామిక దిగ్గజాలతో బలమైన సహకారాలను కొనసాగిస్తూ, పటిష్టమైన పరిశోధనా అవకాశాలను, ప్రాంగణ నియామకాలను అందిస్తున్నట్టు ఆయన వివరించారు. అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులు ఉపకార వేతనాల (స్కాలర్ షిప్పులు)ను అందిస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటయ్యే స్కోరుతో నేరుగా మే 17న వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాల కోసం ఒఒఒ.స్ర్తఖ్రఎ.వఒబను సందర్శించాలని లేదా హెల్ప్ లైన్ 888 498 4000ను సంప్రదించాలని డాక్టర్ రెజా సూచించారు.

# అంగన్వాడి సేవల్లో డిజిటల్ విప్లవం

## 334 టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ -- పారదర్శకతకు కొత్త దిశ

## భవనాల కొరత నివారణకు చర్యలు -- జూన్ నుంచి సమస్యల పరిష్కారం:

## ఎమ్మెల్యే హామీ







**మహబూబ్‌నగర్, మే 5 అక్షర కలం ):**

పిల్లల సంరక్షణ, పోషణ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అంగన్వాడి వ్యవస్థలో సాంకేతికతకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో నగరంలోని అంబేద్కర్ కళాభవన్‌లో మంగళవారం అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, సిబ్బంది సమస్యలపై ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో మొత్తం 334 అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రీ-స్కూల్ విద్యకు కీలక సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. అయితే కొన్నిచోట్ల అంగన్వాడీ భవనాల కొరత ఉన్న విషయం తన దృష్టికి వచ్చిందని, ఆ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. కొత్త భవనాల నిర్మాణం, అద్దె భవనాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.

**జూన్ నుంచి సమస్యలకు చెక్**

అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న వేతన, సదుపాయాల, భవన సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, జూన్ నెల నుంచి అన్ని పెండింగ్ అంశాలను పరిష్కరించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తన క్యాంప్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

**తల్లీబిడ్డల ఆరోగ్యంపై దృష్టి**

గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచిత ప్రసవ సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రసవానంతరం "యెన్నం హెల్త్ కిట్లు" ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు దాదాపు 1000 కిట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది కలిసి గ్రామీణ, బస్తీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
పేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల ఖర్చులకు లోనవకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ఉచిత వైద్యం పొందాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

**స్మార్ట్‌ఫోన్లతో స్మార్ట్ సేవలు**

ఈ కార్యక్రమంలో 334 మంది అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు అందజేశారు. వీటి ద్వారా పిల్లల హాజరు, ఆరోగ్య వివరాలు, పోషణ స్థితి వంటి సమాచారాన్ని యాప్ ద్వారా నమోదు చేయవచ్చని అధికారులు తెలిపారు. రియల్‌టైమ్ డేటా సేకరణ వల్ల సేవల అమలులో పారదర్శకత పెరుగుతుందని, ఎక్కడైనా లోపాలు ఉన్నా వెంటనే గుర్తించి సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని వివరించారు.
సాంకేతికత వినియోగంతో అంగన్వాడి వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, సేవల నాణ్యత పెరుగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో అంగన్వాడి సిబ్బంది కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

**ప్రజలకు చేరువలో సేవలు**

గ్రామీణ, బస్తీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అంగన్వాడి సేవలు సమర్థంగా చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నారుల పోషణ, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, తల్లిదండ్రుల అవగాహన పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# దివ్యాంగులకు ఉచిత స్కూటీలు -- అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో కీలక అడుగు



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా మహిళా, శిశు , దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జోగిపేట- ఆందోల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, ఆయాలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కనబడితే ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. అదేవిధంగా, అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో మంత్రి 10 మంది దివ్యాంగులకు ఉచిత స్కూటీలు, 286 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, దివ్యాంగులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



కొండాపూర్ మండల పరిధిలోని తోగర్‌పల్లి, కొండాపూర్, తేరపోల్, గొల్లపల్లి, మల్కాపూర్ సొసైటీల వద్ద వరి కొనుగోలు కేంద్రాలను పి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సూచించిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరగాలని, ధాన్యం తీసుకువచ్చే పరిమాణంపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం ఆరబెట్టే రైతులకు తాగునీటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సన్న వడ్లకు ప్రభుత్వం ?500 బోనస్ అందిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సొసైటీ సీఈఓలు సిరాజ్, మధుసూదన్ రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మల్లేపల్లి సర్పంచ్ భావన బలవంత్ రెడ్డి, మల్కాపూర్ సర్పంచ్ అనిల్, సొసైటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్. జనరల్ సెక్రెటరీ నర్సింహులు. నరసింహారెడ్డి. ప్రభాకర్. ముజీబ్ తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మరికల్ మండలంలో వరి కొనుగోళ్లో తీవ్ర జాప్యం:

## - గన్ని బ్యాగులు, లారీల కొరతకు రైతులు కుప్పలు కాస్తూ అలసిపోతున్నారు.



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 05)**

నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా, గన్ని బ్యాగులు, లారీల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలపై మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డీటీ తహసీల్దార్‌కు ఈ పత్రం ఇచ్చారు. తెలంగాణలో వరి కొనుగోలు మినహాయించే ప్రభుత్వం ఈ ఏడాది జాతీయ ధరలకు అధికంగా ధరలు ప్రకటించినప్పటికీ, మరికల్ వంటి గ్రామీణ మండలాల్లో మౌలిక సదుపాయాల కొరత రైతులను నిరాశపరుస్తోంది. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో దాన్యం కుప్పలు రోజుల తరబడి ఉండటంతో, వర్షాలు కురిసే ప్రమాదం, దోషుల బెదిరింపు, ఆకలి పశువుల దాడులు వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. రైతులు రోజంతా కుప్పల వద్ద కాపు కాస్తూ అలసిపోతూ, కుప్పలు కూల్చివేయాల్సి పడుతున్నారు. అధికారులు ఈ సమస్యలపై పట్టించుకోకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు "ఇలా కొనసాగితే కొద్ది రోజుల్లో రైతులతో కలిసి ఆందోళనలు చేయవలసి వస్తుంది" అని ముందస్తు హెచ్చరించారు. ముఖ్యంగా, వడ్ల కొనుగోళ్ల సీజన్‌లో ఈ జాప్యం రైతుల ఆదాయాలను ప్రభావితం చేస్తూ, ప్రభుత్వ వాగ్దానాలపై సందేహాలు రేకెత్తిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లంబాడి తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి వై. కృష్ణరెడ్డి, వార్డు సభ్యులు లక్కాకుల శివకుమార్, సీమ నర్సింహా, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ యాదవ్, వెంకటేష్ గౌడ్, విష్ణు కాంత్ రెడ్డి, గూప నర్సిములు, నర్సిములు గౌడ్, ప్రవీణ్ కుమార్, రాఘవేంద్ర, హన్మంతు, కృష్ణయ్య పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి సారించాలి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 05)**



జిల్లాలోని రైతులు ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి సారించేలా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఇస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధ్వర్యంలో రైతు వారం (మే 4 నుంచి 9 వరకు) ఉద్యాన పంటల సాగు – ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదల పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కొంతమంది రైతులు పండించిన కూరగాయలు, పండ్లు, ఆయిల్ ఫామ్ గింజలు, వ్యవసాయానికి ఉపయోగించే వివిధ రకాల యంత్రాల ప్రదర్శన ను. ఆమె తిలకించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ లో అన్ని శాఖల కార్యకలాపాలను రీ ఫ్రెష్ చేసుకోవాలని తెలిపారు. ఖమ్మం లో రైతులు ఎక్కువగా ఆయిల్ ఫామ్ తోటలను చేస్తారని, తాను అక్కడ విధులు నిర్వహించానని చెప్పారు. మన జిల్లా లో అసక్తి గల రైతులను ఖమ్మం తీసుకువెళ్ళి ఆయిల్ ఫామ్ సాగు ను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయించాలని తెలిపారు.

# అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతానికి కృషి

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో కీలక అడుగు.


మహిళా సాధికారత కు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా:



**హైదరాబాద్ మే 05,( అక్షర కలం న్యూస్ ):**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జోగిపేట- ఆందోల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, ఆయాలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కనబడితే ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, మహిళా సాధికారత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అదేవిధంగా, అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం



ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో మంత్రి 10 మంది దివ్యాంగులకు ఉచిత స్కూటీలు, 286 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, దివ్యాంగులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

# జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన ఇబ్రహీం నగర్

ఆంజనేయ స్వామి ప్రతిష్టాపనలో భాగంగా నవ విగ్రహాల ఘన ఊరేగింపు



**కోయిలకొండ, మే 6. (అక్షర కలం ):**

మండల పరిధిలోని ఇబ్రహీం నగర్ గ్రామం మంగళవారం భక్తి శ్రద్ధలతో కళకళలాడింది. శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా నవ విగ్రహాలను గ్రామ వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. గ్రామమంతా "జై శ్రీరామ్.. జై శ్రీరామ్" నినాదాలతో మార్మోగిపోగా, భక్తుల ఉత్సాహం తారాస్థాయికి చేరింది. సాంప్రదాయ వాద్యాల మేళతాళాలతో ప్రారంభమైన ఈ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భజన బృందాలు సప్తస్వరాలతో గానం చేస్తూ భక్తి వాతావరణాన్ని మరింత పటిష్టం చేశాయి. మహిళలు మంగళహారతులు పట్టి, పూలతోరణాలతో వీధులను అలంకరించగా, యువత ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విగ్రహాలను పూలమాలలతో అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. స్వామివారి కటాక్షం గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థనలు చేశారు. స్వామివారి దర్శనం కోసం గ్రామంలోని ప్రతి ఇంటి నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కార్యక్రమం సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. మొత్తంగా ఈ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపగా, భక్తి పరవశంలో గ్రామ ప్రజలు ఒక్కటయ్యారు. ఇబ్రహీం నగర్‌లో నెలకొన్న ఈ ఉత్సవ వాతావరణం ప్రాంతమంతటా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా

## ...ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల మే 5 (అక్షర కలం)**

పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల.పట్టణానికి చెందిన 55 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 17లక్షల 4వేల 500 రూపాయల విలువగల చెక్కులను,180 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకం లో భాగంగా మంజూరైన 2 కోట్ల 10 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రం విద్య వైద్యానికి హబ్ గా మారింది జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్నని ఉన్నారు .జగిత్యాల ప్రజల మద్దతు ఉన్నదనే



నాయకులు నన్ను విమర్శించినా ప్రజలు ఆదరించారని. 230 కోట్ల తో 230 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, క్రిటికల్ కేర్ ఆసుపత్రులతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి..చెరువులు బాగుంటే ఊరు బాగుంటుంది.పట్టణంలో ఎటు చూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.చింత కుంట,మోతే చెరువు అభివృద్ధి కి 3కోట్ల చొప్పున నిధులు మంజూరు అయ్యాయి.పూర్తిగా కలుషితం అయిన ముప్పరపు చెరువు కూడా త్వరలో బాగు చేస్తా అన్నారు.ముఖ్యమంత్రి 60 కోట్ల నిధులు మంజూరు చేయటం తో జగిత్యాల లో అభివృద్ధి పనులు సాగుతున్నాయి అన్నారు. కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ తో నిరుపేదల కు కొంత ఆర్థిక ఉపశమనం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ నూతన పతకాలు అమలు ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి,కమిషనర్ సత్య ప్రణవ్, ఎమ్మార్వో రామ్మోహన్,సూవీజ ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్,ౣజజ సెక్రటరీ బండ శంకర్,కార్మిక నాయకులు కో ఆప్షన్ సభ్యులు ముజీభ్ ,గట్టు సతీష్,కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ నాయకులు,మున్సిపల్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

## మునిదేవుని పల్లి సర్పంచ్ కృష్ణ వెల్లడి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

నాపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని అవాస్తమని నాపై గిట్టని వారు చేసిన కుట్ర లో భాగమని మునిదేవునిపల్లి సర్పంచ్ కృష్ణ వెల్లడించారు. గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం మంచినీటి భావిని మరమ్మత్తులు చేసి నిర్మించడం పాపమా అని ఆయన అన్నారు. గ్రామాభివృద్ధిని చూసి ఓర్వలేక దళిత వ్యక్తి సర్పంచ్ అయినందుకు ఓర్వలేక నాపై గిట్టని వారు చేస్తున్న ఆరోపణలు మాత్రమేనని గ్రామ సర్పంచ్ డప్పు కృష్ణ అన్నారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని గెలిచి నాలుగు నెలలు మాత్రమే అయిందని గ్రామ అభివృద్ధికి తాను శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.




# రైతులను పట్టించుకోని కాంగ్రెస్

ప్రభుత్వం పొద్దు తిరుగుడు దాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు

తక్షణమే పొద్దు తిరుగుదాంయాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల నిరసన

ధాన్యం కొనుగోలు చేయక రైతులు ఏడుస్తుంటే సిగ్గు లేకుండా ప్రభుత్వం రైతు వారోత్సవాలు జరుపుతుంది

జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు



**అక్షర కలం సిద్దిపేట మే 05:**

రైతులు పండించిన పొద్దు తిరుగుడు ధాన్యాన్ని కొనుగోలు చేయలేని ప్రభుత్వం రైతు వారోత్సవాలు జరపడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.మంగళవారం రోజు చిన్నకోడూరు మండల పొద్దు తిరుగుడు రైతులతో రైతులతో కలిసి మండల కేంద్రంలోని పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన రైతులకు మద్దతు తెలిపి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర నుండి బయటకు వచ్చి రైతులు పడుతున్న అవస్థను చూడాలని పొద్దు తిరుగుడు ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పని తక్కువ ఆవేశం ఎక్కువ అన్నట్లు రైతులకు ఏదో మీరు చేసినట్లు సిగ్గు లేకుండా మిడిమిడి జ్ఞానంతో గొప్పలు చెప్పుకోవడానికి రైతు వారోత్సవాలు ఎలా చేసుకుంటారు. అని 25 రోజులుగా పొద్దు తిరుగుడు ధాన్యాన్ని కొనుగోలు చేయని విషయము ప్రభుత్వానికి అవగాహన లేదా అధికారులకు అవగాహన లేదా ఇంత దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఎక్కడైనా ఉంటుందని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేదని నమ్మి ఓటేసిన పాపానికి రేవంత్ రెడ్డి రైతులను హరికోస పెడుతున్నాడని కక్ష సాధిస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కాముని ఉమేష్ చంద్ర, సర్పంచ్ తిరుపతిరెడ్డి, కొత్త శంకర్, రెడ్డి మహేందర్ రెడ్డి, సుంచు ఎల్లం, గాజుల బాబు, గాజుల అనిల్, సంపంగి ప్రతాప్, పోశయ్య, సింగిరెడ్డి లచ్చిరెడ్డి, సింగిరెడ్డి రాజిరెడ్డి, ఉస్కె చంద్రారెడ్డి, కొత్త రాజేశం, బొస్సే చంద్రయ్య, ఉస్కె కనకా రెడ్డి, తదితరు రైతులు పాల్గొన్నారు.

# మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టవద్దు..

## మిల్లర్లకు రైతుల నుంచి నష్టం జరిగితే ప్రభుత్వం భరిస్తుంది..

## -మంత్రి లక్ష్మణ్ కుమార్..

**జగిత్యాల మే 5 (అక్షర కలం)**



జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలుపై జిల్లా



కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష

సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ లత, జగిత్యాల జిల్లా అడిషనల్ ఎస్పీతో పాటు జిల్లాలోని చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్లు, రైస్ మిల్లర్లు, వివిధ శాఖల అధికారులు, ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఏడాది రబీ సీజన్లలో జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం దిగుబడులు వచ్చాయని అన్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇప్పటికే ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన కొన్ని షరతుల వలన కొనుగోలు జాప్యం జరిగిందని మంత్రి అడ్లూరి అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలులో, ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం తర్వాత రైతులను మిల్లర్ల వద్దకు వెళ్లి మాట్లాడమని చెప్పవద్దని అలాంటి పరిస్థితిని తీసుకురావద్దని మంత్రి అధికారులకు సూచించారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత వల్ల మిల్లుల్లో ధాన్యం అన్ లోడ్ చేయడం ఇబ్బందిగా మారిందని మంత్రి తెలిపారు. హమాలీల కొరతను అధిగమించి ఎప్పటికప్పుడు ధాన్యం అన్ లోడ్ అయ్యే విధంగా మిల్లర్లు అదనంగా హమాలీ లను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 70 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వారం పది రోజుల్లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తామని తెలిపారు. రైస్ మిల్లర్లు హమాలీల సంఖ్యను పెంచి లారీలు వెంటవెంటనే అన్ లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# మొబైల్ మాయలో మునిగితే లక్ష్యాలు దూరం

## దృష్టి, క్రమశిక్షణే విజయానికి మార్గం: ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్, మే 5. (అక్షర కలం ):**




విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిసలైతే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, వాటికి దూరంగా ఉండి లక్ష్యసాధనపై దృష్టి సారిస్తేనే ఉన్నత స్థాయికి చేరుకోగలరని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ స్పష్టం చేశారు. డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్, ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ల్యాబ్ ఆధ్వర్యంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహించిన 12 రోజుల వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గదర్శక ప్రసంగం చేశారు.

### చిన్న వయసులోనే పెద్ద అవకాశాలు

ప్రస్తుత కాలంలో సాంకేతికత విద్యార్థులకు ఎన్నో అవకాశాలను తెస్తున్నప్పటికీ, అదే మొబైల్ వినియోగం అధికమైతే ప్రతిభను క్షీణింపజేస్తుందని ఆమె హెచ్చరించారు. తాను బీటెక్ పూర్తి చేసిన తర్వాతే ప్రముఖ శాస్త్రీయ సంస్థలను సందర్శించే అవకాశం దొరికిందని గుర్తుచేసుకుంటూ, ఇప్పుడు డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్, కలాం ల్యాబ్ కృషి వల్ల తొమ్మిదో తరగతి విద్యార్థులకే డిఆర్డీఓ వంటి జాతీయ స్థాయి సంస్థలను ప్రత్యక్షంగా చూసే అవకాశం లభించడం అభినందనీయం అన్నారు.

### సానుకూల దృక్పథం -- విజయానికి బాట

విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో క్రమశిక్షణ, సమయపాలన, మంచి అలవాట్లు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం వంటి సాధనలు ప్రతిరోజూ చేయాలని సూచించారు.

### ప్రతిభకు ప్రోత్సాహం

ఈ సందర్భంగా శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో పాటు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విజేతలను అభినందిస్తూ, మరింత ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సహించారు.

### రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పాల్గొనింపు

తెలంగాణలోని ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధి నుండి మొత్తం 110 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. 12 రోజులపాటు జరిగిన ఈ శిక్షణా శిబిరంలో శాస్త్రీయ అవగాహన, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

### ప్రముఖుల హాజరు

ఈ కార్యక్రమంలో ల్యాబ్ కమిటీ అధ్యక్షులు జనార్ధన్, కోశాధికారి నర్సప్ప, డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి.ఎన్. వెంకటేశ్వర్లు, టి.ఎన్. శ్రీధర్, వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, కలాం ల్యాబ్ సభ్యులు మల్లప్ప, గుముడాల చక్రవర్తి గౌడ్, ఆంజనేయులు, అనురాధ, శ్రావణి, శోభారాణి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955